



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

రంగారెడ్డి
వికారాబాద్
మేడ్చల్

ఆదివారం 13 ఏప్రిల్ 2025 పేజీలు 15


వికారాబాద్ నియోజకవర్గంలో

# 173 కోట్లతో రోడ్ల నిర్మాణాలు

▸▸ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ▸▸ మద్గుల్ చిట్టంపల్లిలో రోడ్డు విస్తరణ పనులకు శంకుస్థాపన ▸▸ క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ



మద్గుల్ చిట్టంపల్లి గ్రామంలో బీటీ రోడ్డు విస్తరణకు శంకుస్థాపన చేస్తున్న స్పీకర్ జిపికె.

వికారాబాద్,మేజర్న్యూస్(ఏప్రిల్12):వికారాబాద్ నియోజకవర్గంలో 173 కోట్లతో రోడ్ల నిర్మాణాలు చేపట్టడం జరుగుతుందని రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. శనివారం నియోజకవర్గ పర్యటనలో భాగంగా ఆయన కోట్ పల్లి,ధారూర్, వికారాబాద్ మండలాల్లో పర్యటించి నూతనంగా రోడ్లు, రోడ్ల విస్తరణ పనులకు శంకుస్థాపన చేశారు. అదేవిధంగా ధారూర్ ఎంపీడీవో కార్యాల ఆవరణలో ఇందిరమ్మ మోడల్ ఇల్లుకు శంకుస్థాపన చేశారు.అదే విధంగా వికారాబాద్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 42 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు.కోట్ పల్లి మండలం బార్వాద్ తాండా,మద్గుల తండా వరకు కోటి 50 లక్షల వ్యయంతో నిర్మించే బి.టి. రోడ్డు పనులకు,ధారూర్ మండలం గురుదొట్ల నుండి టేకులగడ్డ తండా వరకు 3 కోట్ల 20 లక్షలు, మైలారం నుండి మైలారం కొత్త తాండా వరకు 2 కోట్ల 40 లక్షలు ఎస్టిఎస్డిఎస్ఎఫ్ నిధులతో మిగతా 3లో

## రూ.100 కోట్ల విలువైన...

# ప్రభుత్వ భూమి కబ్జాకు యత్నం.!

▸▸ అడ్డుకున్న తోల్కట్ట గ్రామస్తులు ▸▸ రంగంలోకి రెవెన్యూ అధికారులు, పోలీసులు ▸▸ పట్టా భూమిగా చూపించి... న్యాయస్థానాన్ని తప్పుదోవ పట్టించి... ▸▸ రెవెన్యూ అధికారులు రావద్దని ఆర్డర్ తెచ్చారు ▸▸ విలేకరులతో తహశీల్దార్ గౌతం కుమార్ ▸▸ ప్రభుత్వ భూములు ఆక్రమిస్తే ఉపేక్షించేది లేదు ▸▸ చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పామెన భీం భరత్





మొయినాబాద్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 12) : కోట్ల విలువైన ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురవు తుంది. మిగతా 2లో

వికారాబాద్ మున్సిపల్లో

# తూ.. తూ మంత్రంగా తనిఖీలు

- హెూటల్స్‌లలో బయటపడుతున్న కల్తీ ఆహార పదార్థాలు
- మున్సిపల్ అధికారులకు దర్శనమిస్తున్న కుళ్ళిపోయిన చికెన్ ,కల్తీ ఆయిల్, టేస్టింగ్ పౌడర్
- ప్రాణాంతక పదార్థాలు ప్రభుత్వ నిబంధనలు పాటించని హెూటల్స్ పై నామమాత్రపు చర్యలు
- జరిమానాలకు గల కారణాలను రహస్యంగా ఉంచుతున్న మున్సిపల్ అధికారులు



ఓ స్వీట్ హౌజ్‌లో పాడైన స్వీట్ పదార్థాలను చూయిస్తున్న దృశ్యం.

వికారాబాద్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 12): గత వారం రోజుల నుండి వికారాబాద్ మున్సిపల్‌లోని శానిటే షన్ విభాగం అధికారులు పట్టణంలోని పలు హోటల్స్‌ను తనిఖీ చేస్తున్నారు. మిగతా 3లో

ప్రజాసమస్యల పరిష్కారానికై సి.ఎం రేవంత్‌రెడ్డికి

# ఏఎమ్‌సి మాజీ చైర్మన్ వినతి



ముఖ్యమంత్రిని సత్కరిస్తున్న ఏఎమ్‌సి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి

▸▸ మండలంలోని మారుమూల గ్రామాలు, గిరిజన తాండాలకు బిటిరోడ్లు లేక ప్రజల ఇబ్బందులను ముఖ్యమంత్రికి వివరించినట్లు తెలిపిన బికెఆర్

▸▸ అసంపూర్తిగా మిగిలిన కెఎల్ఐ ఉపకాలువ, డిఎల్ఐ కాలువ నిర్మాణాలు పూర్తి చేయించాలని, మండల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలని, ప్రభుత్వ నామినేటెడ్ పదవుల్లో తనకు అవకాశం కల్పించాలని సి.ఎంను కోరినట్లు ఏఎమ్‌సి మాజీ చైర్మన్ వెల్లడి

2 లో

# భారీ మొత్తంలో నకిలీ పత్తి విత్తనాల పట్టివేత

- ఇద్దరు నిందితుల అరెస్ట్
- 44 లక్షల విలువైన 22 క్వింటాళ్ల పత్తి విత్తనాలు స్వాధీనం - జిల్లా ఎస్పీ కే. నారాయణరెడ్డి వెల్లడి

3 లో




వివరాలు వెల్లడిస్తున్న ఎస్పి నారాయణరెడ్డి

# కన్నుల పండువగా రథోత్సవం

ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ



రథోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

ఫరూఖ్‌నగర్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 12): షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు ఆద్వర్యంలో పట్టణంలోని లక్ష్మి వెంకటేశ్వర స్వామి ఆలయంలో గత వారం రోజులుగా స్వామి బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. మిగతా 2లో



రథోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి

# రూ.100 కోట్ల విలువైన...
# ప్రభుత్వ భూమి కబ్జాకు యత్నం.!



**మొదటిపేజీ తరువాయి...** కోర్టును తప్పుదారి పట్టించి.! అధికారులెవ్వరూ ఈ వ్యవహారంలో జోక్యం చేసుకోవద్దని ఆర్డర్ తెచ్చుకొని మరీ కొందరు వ్యక్తులు అక్రమ కబ్జాకు పాల్పడుతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. అయితే గ్రామస్తుల నుంచి సమాచారం అందుకున్న పోలీసులు, రెవెన్యూ అధికారులు రంగప్రవేశం చేయ దంతో తాత్కాలికంగా ఈ ఆక్రమణ ఆగింది. ఈ ఘటన మొయినాబాద్ మండల పరిధిలోని తోల్కట్ట రెవెన్యూ పరిధిలో చోటు చేసుకుంది. సర్వే నంబర్ 143లో సుమారు 15 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. దీని ధర దాదాపు 100 కోట్లు ఉంటుంది. ఇది హైదరాబాద్ – బీజాపూర్ రహదారికి ఆనుకొని ఉండడంతో కొందరు భూ భకాసురుల కన్ను ఆ భూమిపై పడింది. శనివారం మొదలుకొని వరుసగా మూడు రోజులు సెలవు కావడంతో ఇదే అదునుగా పని కానిచ్చేస్తున్నారు అక్రమార్కులు. ఈ విషయం తెలుసుకున్న తోల్కట్ట గ్రామస్తులు అడ్డుకునేందుకు ప్రశ్నించగా... మీకు సంబంధం లేని విషయమని, తమకు అధికారుల నుంచి, కోర్టు నుంచి ఆర్డర్లు ఉన్నాయంటూ బుకాయించారు. అంతటితో ఆగకుండా... ఇటువైపు ఎవరైనా వస్తే అంతు చూస్తామని బెదిరిస్తూ... భయభ్రాంతులకు గురి చేశారు. దీంతో గ్రామస్తులంతా ఏకమై ఈ విషయాన్ని స్థానిక రెవెన్యూ అధికారులకు చేరవేశారు. సమాచారం అందుకున్న ఆర్ఐ రాజేష్ తన సిబ్బందితో కలిసి ఘటన స్థలానికి చేరుకొని విషయాన్ని పరిశీలించి తహశీల్దార్ గౌతం కుమార్, ఆర్డిఓ చంద్రకళకు వివరించారు. వీరి ద్వార సమాచారాన్ని తెలుసుకున్న కలెక్టర్... ప్రభుత్వ భూమి దురాక్రమణను అడ్డుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. దీంతో పోలీసుల సహకారంతో ఫీల్డ్‌లోకి వచ్చిన రెవెన్యూ అధికారులు ఆక్రమణదారులను తాత్కాలికంగా నిలువరించగలిగారు.

ప్రభుత్వ భూములను కబ్జా చేస్తే ఊరుకునేది లేదు : పామేన బీమ్ భరత్

తోల్కట్టలో ప్రభుత్వ భూమిని కబ్జా చేస్తున్నారనే విషయాన్ని తెలుసుకున్న చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పామెన భీంభరత్, పార్టీ అధికార ప్రతినిధి గౌరీ సతీష్, మొయినాబాద్ మండల పార్టీ అధ్యక్షుడు తమ్మలి మానేయ్య తదితరులు ఘటన స్థలానికి చేరుకున్నారు. కబ్జాకు పాల్పడుతున్న వ్యక్తులను అడ్డుకొని, చేవెళ్ల ఆర్డిఓ చంద్రకళ, తహశీల్దార్ గౌతమ్‌కుమార్‌తో మాట్లాడారు. ప్రభుత్వ భూమి కబ్జాకు గురి కాకుండా చూడాలని వారిని కోరారు. ఈ సందర్భంగా భీంభరత్ మాట్లాడుతూ... దాదాపు 100 కోట్ల విలువైన ప్రభుత్వ భూమి కబ్జాకు గురవుతుంటే చూస్తూ ఊరుకునేది లేదని, ఈ వ్యవహారంలో ఎవ్వరి హస్తమున్నా వదిలిపెట్టేది లేదని ఆయన హెచ్చరించారు. నిరుపేదలకు నిలువ నీడ లేక ఇబ్బందులు పడుతుంటే... హైదరాబాద్‌కు చెందిన దుండగులు ఇలా కబ్జాలకు పాల్పడితే ప్రభుత్వం చూస్తూ ఊరోకోదని హెచ్చరించారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో అవినీతికి తావు లేదన్న భీంభరత్... అక్రమ కబ్జాలకు పాల్పడితే ఎంతటి వారినైనా వదిలిపెట్టే ప్రసక్తే లేదని, వారిపై అధికారులు, పోలీసులు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.



తోల్కట్ట రెవెన్యూ పరిధిలోని సర్వే నంబర్ 108, 143లో ఉన్న ప్రభుత్వ భూమిని ఆక్రమించేందుకు కొంతకాలంగా పలువురు యత్నించారు. 108 సర్వే నంబర్‌లో కబ్జా చేసి ప్రీ కాస్ట్ వాల్ నిర్మిస్తే... మా సిబ్బందితో కలిసి నేను అక్కడికి వెళ్లి దాన్ని పూర్తిగా తొలిగించాను. అయినా ఆగకుండా కబ్జాకు పాల్పడుతున్న వ్యక్తులు అది పట్టా భూమి అని న్యాయస్థానాన్ని తప్పుదోవ పట్టించి, ప్రభుత్వ అధికారులు జోక్యం చేసుకోవద్దని హైకోర్టులో నాపై కేసు వేశారు.

– తాసిల్దార్ గౌతమ్ కుమార్...

## జ్ఞానానికి, సాహసానికి ప్రతిరూపమైన హనుమంతుడి ఆశీస్సులు ప్రజల అందరిపై ఉండాలి

- యావత్ తెలంగాణ ప్రజలందరికీ హనుమాన్ జయంతి శుభాకాంక్షలు
- మాజీ మంత్రి స్థానిక ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి









బాలాపూర్ మేజర్ న్యూస్( ఏప్రిల్ 12): యావత్ తెలంగాణ ప్రజలందరికీ హనుమాన్ జయంతి శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు, హనుమాన్ జయంతి అందరి జీవితాల్లో ఆరోగ్యం, సంతోషం, ఆనందం తీసుకురావాలని స్వామివారి ఆశీర్వాదాలు అందరిపై ఉండాలని మహేశ్వరం నియోజకవర్గ శాసన సభ్యురాలు మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి కోరారు. మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాలాపూర్ దేవతల గుట్ట స్వయంభు ఆంజనేయ స్వామి దేవాలయంలో జరిగిన హనుమాన్ జయంతి కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మాజీ మంత్రి నియోజకవర్గ శాసన సభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి హాజరై, ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితులు ఆమెకు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా సబిత ఇంద్రారెడ్డి హనుమాన్ జయంతిని పురస్కరించుకొని శ్రీరాముడు అరణ్యవాసంలో ఉన్నప్పుడు ఆంజనేయస్వామితో శ్రీరాముడికి అనుబంధం ఏర్పడిందని అది ఎలాంటిది అంటే రావణుడు సీతామాతను అపహరించుక పోయినప్పుడు సీతామాతను శ్రీరాముడికి అప్పగించేంతవరకు ధర్మకార్యంలో శ్రీరాముడికి అండగా ఉన్నారని అన్నారు. సీతా రాములకు అండగా ఉండట్లే హనుమాన్ జ్ఞానానికి, బలానికి, ధైర్యానికి సాహసానికి ప్రతిరూపమైన హనుమంతుడి ఆశీస్సులు యావత్ తెలంగాణ ప్రజలందరిపై ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బి ఆర్ఎస్ అధ్యక్షుడు రామిడి రామ్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు పెద్దబావి శోభ ఆనంద్ రెడ్డి, బోయపల్లి దీపిక శేఖర్ రెడ్డి, ఏనుగు రామ్ రెడ్డి, సూర్ణ గంటి అర్జున్, బాలాపూర్ అధ్యక్షులు తిమ్మినీ గిరీష్, సహకార బ్యాంక్ డైరెక్టర్లు చిగురింత శ్రీరామ్ రెడ్డి, సీనియర్ నాయకులు వంగేటి లక్ష్మారెడ్డి, ఎల్లారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ఆలయ కమిటీ అధ్యక్షులు కళ్లెం నిరంజన్ రెడ్డి,బి ఆర్ ఎస్ కార్యకర్తలు అభిమానులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రజాసమస్యల పరిష్కారానికై సి.ఎం రేవంత్‌రెడ్డికి

# ఏఎమ్‌సి మాజీ చైర్మన్ వినతి

**మొదటిపేజీ తరువాయి...** మాడ్గుల, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 12): ఉమ్మడి మహబూబ్ నగర్ మొదలు ప్రస్తుత రంగారెడ్డి జిల్లాలో మారుమూల ప్రాంతమైన మాడ్గుల మండలంలో నెలకొన్న ప్రజాసమస్యలను తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డికి వివరించి తక్షణ పరిష్కారానికి ప్రత్యేక చొరవచూపాలని కోరినట్లు మాడ్గుల మండల కాంగ్రెష్ అధక్షులు, ఆమనగల్లు వ్యవసాయ మార్కెట్‌కమిటి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి తెలిపారు. మండలంలోని వివిధ గిరిజన తాండాలకు బిటిరోడ్లు లేక తాండవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు, అదేవిధంగా వివిధ గ్రామాలు, తాండాలలో నెలకొన్న ప్రజాసమస్యలను సి.ఎం దృష్టికి తీసుకెళ్ళడంతో పాటు తక్షణ పరిష్కారానికి చొరవచూపాలని, మండల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలని విన్నపించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ఈమేరకు శనివారం హైద్రాబాద్‌లో సి.ఎం రేవంత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించి మండల ప్రజల ఇబ్బందులను వివరించినట్లు ఏఎమ్‌సి మాజీ చైర్మన్ వెల్లడించారు. ఈసందర్భంగా ఆయన మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ మాడ్గుల మండలానికి సాగునీటిని అందించే మహత్మాగాంధీ కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ పథకం డి–82 ఉపకాలువ అసంపూర్తి పనులు, డిండి లిఫ్ట్ ఇరిగేషన్ కాలువ భూనిర్వాసిత రైతులకు పరిహారం అందించడంతో పాటు కాలువ అసంపూర్తి పనులు పూర్తిచేయించేలా చూడాలని సి.ఎం ను కోరినట్లు తెలిపారు. గత ప్రభుత్వ హాయంలో ఉచితహామిలే తప్ప అభివృద్ధికి నోచుకోలేదని మాడ్గుల మండల అభివృద్ధికి, ప్రజాసమస్యల పరిష్కారానికి ప్రత్యేక నిధులు కేటాయించాలని ముఖ్యమంత్రికి విన్నపించడం జరిగిందని కిషన్‌రెడ్డి వివరించారు. అదేవిధంగా దశాబ్దాల కాలంగా కాంగ్రెస్ బలోపేతానికి కృషిచేస్తున్న తనకు ప్రభుత్వ నామినేటెడ్ పదవుల్లో అవకాశం కల్పించాలని ముఖ్యమంత్రికి విన్నపించగా తన వినతిపై ఆయన సానుకూలంగా స్పందించినట్లు ఏఎమ్‌సి మాజీ చైర్మన్ వెల్లడించారు.

# కన్నుల పండువగా రథోత్సవం

**మొదటిపేజీ తరువాయి...** బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం నిర్వహించిన స్వామివారి రథోత్సవం కన్నుల పండువగా జరిగింది. ఈ రథోత్సవ వేడుకల్లో షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మహబూబ్‌నగర్ ఎమ్మెల్సి నాగర్‌కుంట నవీన్ కుమార్ రెడ్డిలు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆధ్యాత్మికత అనేది మానవ జీవనగమనంలో ఎంతో ముఖ్యమైనదని, ప్రతి ఒక్కరు ఆధ్యాత్మికత ద్వారా మానసిక ప్రశాంతత పొందవచ్చున్నారు. ఆ భగవంతుడి దయవ ల్ల ప్రజలంతా సుఖ సంతోషాలతో విరాజిల్లాలని వారు ఆకాంక్షించారు. ఈ రథోత్సవ వేడుకల్లో బీజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అందె బాబయ్య, మాజీ మున్సిపల్ చైర్మెన్ అగ్గనూరి విశ్వం, మాజీ ఎంపిపి వన్నాడ ప్రకాశ్ గౌడ్, నాయకులు ఒగ్గు కిషోర్, అందె మోహన్ తదితరులు పాల్గొన్నారు.

### ఉత్తమ జర్నలిస్టు అవార్డ్ ఎంపిక అయినందున. హర్షం వ్యక్తం చేసిన కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు చలి వెంద్రమ్ పల్లి రాజు



జిల్లేడు-. చౌదరి గూడెం. మేజర్ న్యూస్:( ఏప్రిల్.13): మండల పరిధిలోని చేగిరెడ్డి ఘనపూర్ గ్రామానికి చెందిన మిద్దేల సత్యనారాయణ కు ఉత్తమ జర్నలిస్టు అవార్డ్ పొందినందుకు. రాజు అభినందలు తెలిపారు. రాజు మాట్లాడుతూ మన. మన మండలానికి చెందిన జర్నలిస్ట్ సత్యనారాయణ కు ఉత్తమ జర్నలిస్టు అవార్డ్ దక్కించుకున్న దాని ఆయన అన్నారు.%ఆ%. ఈ అవార్డు ఆంధ్ర ప్రదేశ్ లో నీ విజయవాడ పరిధిలో నీ తుమ్మల పల్లి కళా క్షేత్రము లో రెండు తెలుగు రాష్ట్రాల జర్నలిస్టులకు 2024-2025. ఉగాది పురస్కారం అందుకున్నారు అని ఆయన అన్నారు. ఈ అవార్డ్ సుప్రీం కోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి ఎన్. వి. రమణ చేతుల మీదుగా అందుకున్నారు అని రాజు తెలిపారు. అనతి కాలంలోనే ఉన్నత శిఖరాలకు ఎదిగి న జర్నలిస్టు సత్యనారాయణకు కాంగ్రెస్ పార్టీ తరుపున, మండల ప్రజల తరుపున ధన్యవాదాలు తెలిపారు.

## కడ్తాల్ నూతన సి.ఐగా బాధ్యతలు చేపట్టిన గంగాధర్




కడ్తాల్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 12): కడ్తాల్ మండల పోలీస్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా చంద గంగాధర్ శనివారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేసిన సి.ఐ శివప్రసాద్ సైబర్ క్రైమ్స్‌కు బదిలీపై వెళ్ళగా ఆయన స్థానంలో షామిర్‌పేట్ పోలీస్‌స్టేషన్ నుండి చందా గంగాధర్ కడ్తాల్ నూతన సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా నూతన సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గంగాధర్ మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల అధుపుకు పోలీసుశాఖ చేపట్టే చర్యలకు ప్రజలంతా సహకరించాలని కోరారు.

# అంబేద్కర్ అందరివాడు...



**కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (ఏప్రిల్ 12):** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అందరివాడని, నేటి సమాజం అంబేద్కర్ అడుగుజాడల్లో పయనించాలని తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి, తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం కుల్కచర్ల మండలం పరిధిలోని పుట్టాపహాడ్‌లో దళిత సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొని ప్రారంభించారు. అనంతరం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విగ్రహ ఆవిష్కరణ సభలో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, ఎమ్మెల్యేలు రామ్మోహన్ రెడ్డి, మనోహర్ రెడ్డి మాట్లాడుతూ... ప్రపంచంలో యుద్ధాలతో సాధించలేనిది, కేవలం జ్ఞానంతో రాజ్యాంగాన్ని సాధించిన మొదటి వ్యక్తి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని అన్నారు. అణచివేత చిన్నచూపునకు గురైనా అంబేద్కర్ ప్రపంచ దేశాలకు వెళ్లి ఎవరూ సాధించలేని ఉన్నత చదువులు చదివి భారతదేశానికి వచ్చి రాజ్యాంగాన్ని రచించి అన్ని వర్గాల మన్ననలు పొందారన్నారు. ప్రస్తుతం రాజ్యాంగాన్ని అమలు చేయడంతో తీవ్రలోపం ఉందని, దీనివల్ల దేశంలో ప్రమాదకర అవకతవకలు జరుగుతున్నాయన్నారు. నిరంతరం జ్ఞానం కోసం శ్రమిస్తూ తాము తక్కువ కాదనే దృక్పదంలో ఉండాలన్నారు. ఏ వర్గమైనా అంబేద్కర్ జీవిత పాఠాన్ని ఆదర్శంగా తీసుకోవాలని ఈ దేశంలో ప్రతి వారికి కావాల్సిన వ్యక్తి అంబేద్కర్ అని, ఒక వర్గం, కులానికి కాదని, అందరి కోసం రాజ్యాంగాన్ని రచించిన మహా మేధావని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షుడు భీంరెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ కనకం మొగులయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ బిఎస్ ఆంజనేయులు ముదిరాజ్, కాంగ్రెస్ బ్లాక్ అధ్యక్షుడు కర్రే భరత్ కుమార్, పాంబండ ఆలయ చైర్మన్ కోట్ల మహిపాల్ రెడ్డి, అడ్వకేట్ రాములు, కడుమూరి ఆనందం, కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్, మండల దళిత సంఘ నాయకులు, బహుజన నాయకులు పాల్గొన్నారు.

**అంబేద్కర్ ఆశయ సాధనకు**
**ప్రతి ఒక్కరు కృషి చేయాలి**

- నేటి సమాజం అంబేద్కర్ అడుగుజాడల్లో పయనించాలి
- అంబేద్కర్ రచించిన రాజ్యాంగం తోనే ఎస్సీ వర్గీకరణ సాధ్యం అయింది
- తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్
- పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి
- తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి
- పుట్టాపహాడ్‌లో అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ



# వికారాబాద్ మున్సిపల్లో తూ.. తూ మంత్రంగా తనిఖీలు

*మొదటిపేజీ తరువాయి...* సిడిఎంఎ జారీ చేసిన సర్క్యులర్‌లో భాగంగా వికారాబాద్ మున్సిపల్ అధికారులు విస్తృతంగా తనిఖీలు చేస్తున్నారు. ఈ తనిఖీల్లో భాగంగా అధికారులు వ్యవహరిస్తున్న తీరు ఆశ్చర్యానికి గురి చేస్తుంది. వారం నుండి కొనసాగుతున్న ఈ తనిఖీల్లో హోటల్స్‌లలో ఉపయోగించే కల్తీ ఆహార పదార్థాలు, ఫ్రిడ్జిలలో కుల్లిపోయిన చికెన్, కల్తీ అయిల్, టేస్టింగ్ పౌండర్, ప్రాణాంతకమైన కలర్స్ పదార్థాలతో పాటు అనేక నిషేదిత పదార్థాలు అధికారులకు పట్టుబడుతున్నాయి. ఇలా కల్తీ ఆహారాన్ని ప్రజలకు విక్రయించి వారి ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న హోటల్స్, స్వీట్ హౌస్‌లపై మున్సిపల్ అధికారులు నామమాత్రపు చర్యలు తీసుకుంటున్నారనే విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ప్రభుత్వ నిబంధనల ప్రకారం... ఎఫ్ఎస్ఎస్ఏఐ యాక్టు కింద నాసిరకం ఆహార పదార్థాలను విక్రయించిన హోటల్స్‌పై భారీ జరిమానాలు (లక్షల్లో), లైసెన్స్‌ను రద్దు చేయడం, హోటల్స్‌ను సీజ్ చేయడం, హోటల్స్ యజమానులపై క్రిమినల్ కేసులు నమోదు చేయడం వంటి కఠిన చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది. కాని వికారాబాద్ పట్టణంలో కంపు కంపుగా ఉన్న హోటల్స్, ప్రజల ప్రాణాలకు ముప్పు కలిగించే పదార్థాలను, హోటల్స్‌లలో కుల్లిపోయిన మాంసాహార పదార్థాలు పట్టుబడినప్పటికి వాటిపై కేవలం రూ. 500 నుండి రూ. 5000 వేల వరకు జరిమానాలు వేసి చేతులు దులుపుకుంటు న్నారు. దీంతో మున్సిపల్ అధికారుల వ్యవ హరించే తీరు విమర్శలకు ధారి తీస్తుంది. ఇంత ఘోరాతి ఘోరంగా కుల్లిపో యిన పదార్థాలతో ఆహారాన్ని తయ్యారు చేస్తున్న హోటల్స్, స్వీట్ హౌస్, బేకరీలపై మున్సిపల్ అధికారులు తీసుకునే చర్యలు ఇంతే నా అని మండిపడుతున్నారు. ఇలా తూ తూమంత్రంగా చర్యలు తీసుకుంటే హోటల్స్ నిర్వహకులలో మార్పు రావడం కష్టం అని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఈ తనిఖీల్లో మున్సిపల్ ఇంచార్జి శానిటరీ ఇన్స్‌స్పెక్టర్ ఏసుదాసు, ఎన్విరా న్మెంట్ ఇంజనీర్ శ్రీనివాస్, జవాన్లు శంకర్, వినోద్ కుమార్, చిన్నయ్యలు ప్రధాన పాత్ర పోషిస్తున్నారు.



పట్టణంలోని ఒ హోటల్‌లో కుల్లిన మటన్‌ను చూయిస్తున్న అధికారులు.



ఓ హోటల్‌లో బయటపడ్డ కుల్లిపొయిన లడ్డులు.

★రహస్యంగా కారణాలు..

పట్టణంలో వివిధ హోటల్స్‌లను తనిఖీ చేసి జరిమానాలు విధిస్తున్న మున్సిపల్ అధికారులు కొన్ని విషయాలు రహస్యంగా ఉంచుతున్నట్లు తెలుస్తుంది. తనిఖీల్లో భాగంగా పలు హోటల్స్‌కు విధిస్తున్న జరిమాణాలకు గల కారనాలను మున్సిపల్ అధికారులు రహస్యంగా ఉంచుతున్నారు. ఏఏ హోటల్స్‌లో ఎలాంటి కల్తీ, నకిలీ, నిషేదిత పదార్థాలు పట్టుబడ్డాయో వెల్లడించడం లేదు. దీంతో అధికారులు వ్యవహరించే తీరు పట్ల పలు అనుమానాలకు ధారి తీస్తుంది.

# వికారాబాద్ నియోజకవర్గంలో 173 కోట్లతో రోడ్ల నిర్మాణాలు



క్యాంపు కార్యాలయంలో లబ్దిదారులకు కళ్యాణాలక్ష్మీ, షాదీ ముభాకర్ చెక్కులు పంపిణీ చేస్తున్న స్పీకర్ జిపికె.

*మొదటిపేజీ తరువాయి...*

చేపట్టే రోడ్డు పనులకు శంకుస్థాపన అదేవిధంగా ఆర్ అండ్ బి నిధులతో నాగారం నుండి వికారాబాద్ వరకు 90 కోట్ల నిధులతో, వికారాబాద్ నుండి పరిగికి (మద్గుల్ చిట్టంపల్లి వద్ద) వరకు 77 కోట్ల నిధులతో చేపట్టే రోడ్డు విస్తరణ పనులకు ఆయన శంకుస్థాపన గావించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వికారాబాద్ నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి రాష్ట్రంలో ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానన్నారు. గత ప్రభుత్వం పదేళ్ళ పాలనలో నియోజకవర్గంలో రోడ్లు అధ్వాన్నంగా అయ్యాయని, కొత్తగా ఒక్క రోడ్డు వేయలేదని దీనివల్ల ప్రజలు ఎన్నో ఇబ్బందులకు గురయ్యారని తెలిపారు. ప్రజా ప్రభుత్వం వచ్చాక ముందుగా రోడ్ల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తానని, పంచాయతీ రాజ్ రోడ్లు, రాష్ట్ర రహదారులకు కావలసిన నిధులను మంజూరు చేయిస్తున్నానని తెలిపారు. గత ఏడాది కాలంలోనే వికారాబాద్ నియోజకవర్గంలో ఆర్ అండ్ బి రోడ్ల అభివృద్ధికి, విస్తరణకు సుమారు 270 కోట్ల రూపాయల నిధులు మంజూరు అయ్యాయని, టెండర్లు పూర్తయి పనులు కూడా ప్రారంభించామని ఆయన తెలిపారు. గత ప్రభుత్వం తాండాలను విస్మరించిందని, రోడ్డు సౌకర్యం లేక గిరిజనులు ఎన్నో ఇబ్బందులు పడ్డారు. వారి ఇబ్బందులు తొలగించడానికి ఎస్టిఎస్డిఎఫ్ నిధులతో ప్రతి తాండాకు బిటి రోడ్లను వేయిస్తున్నానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమాల్లో డిసిసిబి డైరెక్టర్ కిషన్ నాయక్, ఆర్టిఏ మెంబర్ జాఫర్, హౌసింగ్ ఇ.ఇ. కృష్ణయ్య, ఆర్ అండ్ బి ఇఇ శ్రీధర్ రెడ్డి, తహాసిల్దారులు లక్ష్మీనారాయణ, సాజిదా బేగం, ఎంపీడీవో నరసింహులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# భారీ మొత్తంలో నకిలీ పత్తి విత్తనాల పట్టివేత

**యాలాల మేజర్ న్యూస్ (ఏప్రిల్ 12):** భారీ మొత్తంలో నకిలీ పత్తి విత్తనాలు పట్టుబడ్డు జిల్లా ఎస్పి కె. నారాయణ రెడ్డి పేర్కొన్నారు. శనివారం యాలాల్‌లో విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జిల్లా టాస్క్ ఫోర్స్ బృందం,యాలాల్ పోలీస్ అధికారులు, యాలాల్ వ్యవసాయ అధికారిణి ఈవో శ్వేత రాణి తనిఖీలు నిర్వహించారు. యాలాల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బాగాయపల్లి చౌరస్తాలో ఖాళీ ప్రదేశంలో ముగ్గురు వ్యక్తులు ప్లాస్టిక్ సంచులతో అనుమానాస్పదంగా ఉన్నట్లు గ్రహించి అక్కడికి వెళ్ళగా, పోలీసులను గమనించి వారిలో ఒక వ్యక్తి పారిపోగా,అధికారులు వెంటనే మిగిలిన ఇద్దరిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద ఉన్న ప్లాస్టిక్ సంచులను తనిఖీ చేయగా,వాటిలో పెద్ద మొత్తంలో పత్తి విత్తనాల ప్యాకెట్లు పట్టుబడ్డాయి. వారిలో అన్నమయ్య జిల్లాకు చెందిన నన్నపనేని శివ నాగేశ్వరరావు,గుంటూరు జిల్లాకు చెందిన దాసరి శ్రీనివాస్ రావు లుపట్టుబడ్డట్లు తెలిపారు. ఎం. నారాయణ రెడ్డి అనే వ్యక్తి పరారిలో ఉన్నట్లు తెలిపారు. ఈ నకిలీ విత్తనాలను యాలాల పోలీస్ స్టేషన్ పరిధిలో విక్రయించడానికి తీసుకువచ్చినట్లు పట్టుబడిన నిందితులు తెలిపారు. మోసం వెనుక వ్యూహంపంటల సీజన్ (జూన్ నెల) సమీపిస్తున్న తరుణంలో పోలీస్ వ్యవసాయ అధికారుల నిఘా ఎక్కువగా ఉంటుందని భావించిన నిందితులు, అధికారులకు అనుమానం రాకుండా,అధిక లాభాలు ఆర్జించాలనే దురుద్దేశ్యంతో ముందుగానే ఈ నకిలీ పత్తి విత్తనాలను తీసుకువచ్చి అమాయక రైతులకు ఎక్కువ ధరలకు విక్రయించి మోసగించాలని పథకం వేసినట్లు విచారణలో వెల్లడించారు. స్వాధీనం చేసుకున్న విత్తన ప్యాకెట్లను పరిశీలించగా, జూవాటిపై ఎలాంటి లేబుల్స్,లాట్ నంబర్లు,బ్యాచ్ నంబర్లు, తయారీ తేదీ, గడువు తేదీ వంటి తప్పనిసరి సమాచారం ఏదీ ముద్రించిలేదు.అలాగే,ఈ విత్తనాల రవాణాకు, విక్రయానికి ఎటువంటి ప్రభుత్వ అనుమతి పత్రాలు వారి వద్ద లేవు. వ్యవసాయ అధికారిణి ఎ. శ్వేత రాణి ఈ విత్తనాలను క్షుణ్ణంగా పరిశీలించి,ఇవి నకిలీ పత్తి విత్తనాలని ప్రాథమికంగా నిర్ధారించారు.మొత్తం 75 ప్లాస్టిక్ సంచులలో నిల్వ ఉంచిన సుమారు 22 క్వింటాళ్ల నకిలీ పత్తి విత్తనాలను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ మార్కెట్లో సుమారు రూ. 44,00,000ఉంటుందని అంచనా వేశారు. ఈ నకిలీ విత్తనాల వలన దాదాపు 22 వేల ఎకరాలలో పత్తి పంటను మరియు రైతులను వీరి నుండి కాపాడటం జరిగింది. పట్టుబడిన ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసి, వారిపై చట్ట ప్రకారం కేసు నమోదు చేయడమైనది. పరారీలో ఉన్న నిందితుడు ఎం. నారాయణ రెడ్డిని కూడా అదుపులోకి తీసుకోవడం జరుగుతుందన్నారు. అనుమానాస్పద విత్తన విక్రయాలు కనిపిస్తే వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్కు గానీ, వ్యవసాయ అధికారికి గానీ సమాచారం అందజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాండూరు డీస్పీ బాలకృష్ణ రెడ్డి, తాండూరు రూరల్ సీఐ నగేష్ యాలాల ఎస్ఐ గిరి పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి పేదవాడికి సొంత ఇంటి కలను నెరవేరుస్తాం

- ఇందిరమ్మ మోడల్ హౌస్ కు భూమి పూజ
- అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్



భూమి పూజ చేస్తున్న స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్

ధారూర్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 12): తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి, వికారాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్ నియోజకవర్గ పర్యటనలో భాగంగా శనివారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం వద్ద ఇందిరమ్మ మోడల్ హౌస్ కు భూమి పూజ నిర్వహించారు. గురుదొట్ల నుండి టేకులగడ్డ తండా వరకు 3.20 కోట్ల వ్యయం,మైలారం నుండి మైలారం కొత్త తండా వరకు 2.40 కోట్ల వ్యయంతో ఎస్టి ఎస్డిఎస్ఎఫ్ నిధుల ద్వారా రోడ్డు నిర్మాణాలు చేపడుతున్నట్లు స్పీకర్ తెలిపారు. అదేవిధంగా ఆర్ అండ్ బి నిధులతోనాగారం నుండి వికారాబాద్ వరకు 90 కోట్ల వ్యయంతో చేపట్టే నూతన బి.టి. రోడ్లకు స్పీకర్ శంకుస్థాపన గావించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభల్లో స్పీకర్ మాట్లాడుతూ వికారాబాద్ నియోజకవర్గంను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానన్నారు. ఇల్లు లేని ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ప్రజల రవాణా సౌకర్యార్థం ఎన్ని నిధులైన వెచ్చించి రోడ్ల నిర్మాణాలు చేపడతామని స్పీకర్ అన్నారు. గ్రామాల్లో అవసరాల మేరకు సిసి రోడ్ల నిర్మాణాలకు చర్యలు చేపడతామని ఆయన తెలిపారు. శంకుస్థాపన కార్యక్రమాల్లో ఆర్టిఏ మెంబర్ జాఫర్,హౌసింగ్ ఇ.ఇ.కృష్ణయ్య,ఆర్ అండ్ బి ఇఇ శ్రీధర్ రెడ్డి,అధికారులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు





కందుకూరు, మేజర్‌న్యూస్ ( ఏప్రిల్ 12): హనుమాన్ జయంతిని పురస్కరించుకుని శనివారం మండలంలోని పలు గ్రామాలలో హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా మండలంలోని గ్రామాల నుండి కాషాయ జెండాలతో బైక్ ర్యాలీ నిర్వహించారు.

★మతసామరస్యాన్ని చాటుకున్న ఎండి అసిఫ్ జానీ

★ యువ కులు హైందవ మతాన్ని ప్రోత్సహిస్తూ ముందుకు సాగాలని భారతీయ జనతా పార్టీ రంగారెడ్డి జిల్లా మాజీ అధ్యక్షులు బొక్క నర్సింహారెడ్డి, మహేశ్వరం అసెంబ్లీ కన్వీనర్ ఎల్మటి దేవేందర్‌రెడ్డి, జిల్లా నాయకులు జిట్టా రాజేందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ సాధ మల్లారెడ్డిలు అన్నారు. హనుమాన్ జయంతిని పురస్కరించుకుని మండలంలోని పలు గ్రామాలను నుండి యువకులు పెద్ద ఎత్తున బైక్ ర్యాలీతో మండల కేంద్రానికి చేరుకున్నారు.ర్యాలిని ఉద్దేశించి వారు మాట్లాడుతూ... యువకులు మన దేవతలు పూజించుకుంటూ మన సంస్కృతి సంప్రదాయాలు పాటిస్తూ హైందవ ధర్మాన్ని కాపాడాలని అన్నారు.కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నిమ్మ అంజిరెడ్డి, యువమోర్చ నాయకులు సామల దయాకర్‌రెడ్డి, భజరంగ్‌దళ్ మండల అధ్యక్షులు ఎగ్గిడి అనిల్,నాయకులు సురసాని భూమిరెడ్డి, కళ్ళెం చెన్నారెడ్డి, నవీన్, అంజనేయులు, సాయి,డిల్లీ అనిల్,జైపాల్ నాయక్, పార్టీ నాయకులు, భజరంగ్‌దళ్ కార్యకర్తలు పాల్గొన్నారు.

★కందుకూరు మండల కేంద్రంలో హనుమాన్ జయంతిని పురస్కరించుకుని కంచకూరి జనార్ధన్ గుప్తా కుమారులు వెంకటేశ్వర్లు గుప్తా తెలంగాణ హ్యూమన్ రైట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హిందూ బంధువులకు మజ్జిగ వితరణ చేశారు. నిర్వహకులను పలువురు అభినందించారు. కార్యక్రమంలో డాక్టర్.



మహేంద్రకుమార్‌రెడ్డి, వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు అంజనేయులు, ప్రధానకార్యదర్శిజంగారెడ్డి, కంచకూరి సత్యనారాయణ గుప్తా, మీగడి నర్సింహారెడ్డి, ఎడ్ల మహేందర్, శోభరామ్, సుశీల్ తదితరులు పాల్గొన్నారు.

★ దెబ్బడగూడలో హనుమాన్ జయంతిని పురస్కరించుకుని హిందూ బంధువులు హనుమాన్ శోభయాత్ర నిర్వహించారు. దేవాలయలంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కందుకూరు మండల కేంద్రానికి బైక్‌ర్యాలీ నిర్వహించారు.

## అంగరంగ వైభవంగా హనుమాన్ జయంతి – మాజీ ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు



షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 12): హనుమాన్ జయంతి కార్యక్రమాన్ని పట్టణంలోని ఆలయాల్లో భక్తులు ఘనంగా జరుపుకున్నారు. శనివారం ఉదయం నుండే హనుమాన్ ఆలయాలకు భక్తులు బారులు తీరారు. పట్టణంలోని జానంపేట వెంకటేశ్వర స్వామి ఆలయంలో నిర్వహించిన హనుమాన్ జయంతి కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామంలో ఆంజనేయస్వామి దేవాలయం ఉండి తీరుతుందని, హనుమంతుడి ఆలయం లేని గ్రామం అంటూ ఉండదన్నారు. చిరంజీవిగా ప్రజలను కాపాడుతున్న హనుమంతుడిని భక్తి శ్రద్ధలతో పూజిస్తే సకల శుభాలు సొంతమవుతాయన్నారు. ఆంజనేయస్వామి జీవన విదానం మానవ సమాజానికి ఆదర్శమన్నారు. అనంతరం ఆలయంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంబించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ ఛైర్మెన్ నరేందర్, మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మెన్ నటరాజ్, నాయకులు ఒగ్గు కిషోర్, బచ్చలి నర్సింహ్మా, శేఖర్, నందిగామ శ్రీనివాస్, అంచ రాజు, యాదగిరి, శివ, సుశాంత్, జమాల్‌ఖాన్, రామకృష్ణ, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామ దూతం శరణం ప్రపద్యే...

★స్వామి వారి సన్నిధిలో ప్రత్యేక పూజలు చేసిన బిఎంసి మాజీ మేయర్ పారిజాత



బాలాపూర్ మేజర్ న్యూస్( ఏప్రిల్ 12): బాలాపూర్ దేవతల గుట్ట హనుమాన్ దేవాలయంలో హనుమాన్ జయంతి సందర్భంగా శ్రీ రామ దూతం శరణం ప్రపద్యే అని బడంగ్ పేట్ మాజీ మేయర్ చిగురింత పారిజాత నర్సింహారెడ్డి ప్రార్థించారు. మహేశ్వరంనియోజకవర్గంలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాలాపూర్లో గల దేవతలగుట్ట స్వయంభు ఆంజనేయ స్వామి దేవాలయంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి మాజీ మేయర్ చిగురింత పారిజాత నరసింహారెడ్డి శ్రీ ఆంజనేయ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ డైరెక్టర్ బోయపల్లి గోవర్ధన్ రెడ్డి, హైదరాబాద్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పన్నాల రాజేందర్రెడ్డి, మాజీ డైరెక్టర్ బోర్ర జగన్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు వంగేటి ప్రభాకర్ రెడ్డి, పెద్దబావి సుదర్శన్ రెడ్డి, బండారి మనోహర్, ఎర్ర జైహింద్, దేవాలయ కమిటీ అధ్యక్షులు కళ్లెం నిరంజన్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు చిగురింత దయాసాగర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సాయి, నాయకులు జెక్కిడి విష్ణువర్ధన్ రెడ్డి, గుర్రం లక్ష్మారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ బాలాంజనేయ భక్త సమాజం ఆధ్వర్యంలో హనుమాన్ జయంతి వేడుకలు



గండిపేట్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 12): గండిపేట్ మండల పరిధిలోని శ్రీ బాలాంజనేయ భక్త సమాజం ఆధ్వర్యంలో శ్రీ హనుమాన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఉదయం స్వామి వారి అలంకరణ, చంద్రం, భజన కార్యక్రమం, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలను స్వీకరించి స్వామివారి ఆశీర్వాదం పొందారు. ఈ కార్యక్రమంలో శ్రీ బాలాంజనేయ భక్త సమాజం వారు హనుమాన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

## ఘనంగా హనుమాన్ విజయోత్సవం..



మణికొండ మేజర్ న్యూస్ (ఏప్రిల్ 12)ః హనుమాన్ విజయోత్సవం సందర్భంగా మణికొండ మున్సిపల్‌లోని పలు వీరాంజనేయ స్వామి ఆలయాలలో మాజీ కౌన్సిలర్ రామక్రిష్ణారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మణికొండ మున్సిపల్ మాజీ కౌన్సిలర్స్ శైలజ, వందన, శ్వేత రవికాంత్‌రెడ్డి, మార్కెట్ కమిటి డైరెక్టర్ లక్ష్మీ, కుమార్, నాయకులు శ్రవణ్‌కుమార్, విజయ్‌రెడ్డి, గంగాధర్, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ టెంపుల్‌లో మహిళలు చాలీసా పారాయణం



మణికొండ మేజర్ న్యూస్ (ఏప్రిల్ 12)ః హనుమాన్ విజయోత్సవం సందర్భంగా మణికొండ మున్సిపల్‌లోని నవజ్యోతి యువ జన సంఘం ఆద్వర్యంలో హనుమాన్ టెంపుల్ వద్ద మహిళలు హనుమాన్ చాలీసా పారాయణం చేశారు. హనుమాన్ చాలీసా అనంతరం భక్తులకు ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో నవ జ్యోతి యువజన సంఘం సభ్యులు, హనుమాన్ టెంపుల్ పూజారి హరి పంతులు, హనుమాన్ చాలీసా పారాయణం వేణు గోపాల్, రంగమణి తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ జయంతి ఉత్సవాలలో వై అమరేందర్‌రెడ్డి



జల్‌పల్లి, మేజర్ న్యూస్ ( ఏప్రిల్ 12): హనుమాన్ జయంతిని పురస్కరించుకుని టీపీసీసీ కార్యదర్శి వై అమరేందర్‌రెడ్డి, బాలపూర్, దేవతల గుట్ట, వెంకటాపురం,కొత్తపేట్ అంజనేయ స్వామీ దేవాలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం అన్నప్రసాద కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రతి ఒక్కరిలో దైవ చింతన కలిగి ఉండాలని అన్నారు. హనుమంతుని ఆశీస్సులతో ప్రజలందరు సుఖసంతోషాలు కలిగిఉండాలని భగవంతుని ఆకాంక్షించారు. కార్యక్రమంలో వంగేటి మధుసూధన్‌రెడ్డి, నారాయణరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, చలపతిరెడ్డి,సురేష్, నీరేష్, శశిధర్‌రెడ్డి, రామస్వామి, అంజనేయులు, రాజేష్, ఠాగూర్, సాంబ శివ, రాజు,శ్రవణ్, మల్లేష్ యాదవ్, విజయ్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు



గండిపేట్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 12): ఆ హనుమంతుని ఆశీస్సులతో ప్రజలందరూ సంతోషంగా ఉండాలని నార్సింగి మార్కెటింగ్ తలారి ప్రేమ్ కుమార్ అన్నారు. హనుమాన్ జయంతిని పురస్కరించుకొని పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తుల కోసం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం తలారి ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ.. ఆ హనుమంతుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తలారి ప్రేమ్ కుమార్, మాజీ ఎంపీటీసీ భోగాల శ్రీనివాస్, స్థానిక నాయకులు గణేష్, రమేష్, సుధాకర్, జగన్నాథ్, శ్రీకాంత్, విక్కీ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# జి.ఓ 129 సవరణపై మేడ్చల్‌లో మాజీ వీఆర్‌వోల అత్యవసర సమావేశం

**● విభాగంలో అనుభవజ్ఞులైన వీఆర్‌వోలకు అన్యాయం జరుగుతోంది: జేఏసీ నేతలు**



విఆర్వోల జేఏసీ సమావేశంలో మాట్లాతున్న నేతలు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 12)ః

జి.ఓ.యం.ఎస్. నెం.129లోని అనేక అంశాలను సవరిస్తూ ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని మాజీ వీఆర్‌వోలు డిమాండ్ చేశారు. మేడ్చల్ జిల్లా వీఆర్‌వోల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో శనివారం జిల్లాలోని కీసర రెవెన్యూ డివిసన్ కార్యాలయ సమావేశపు హాల్లో ఏర్పాటు చేసిన అత్యవసర సమావేశంలో ఈ అంశంపై విస్తృతంగా చర్చ జరిగింది. సమావేశానికి జిల్లా జెఏసీ చైర్మన్ శ్రీహరి నాయక్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ... "జి.ఓ. 129 ప్రకారం జీపీఓ పోస్టుల భర్తీకి ఇంటర్మీడియట్ అర్హతను నిర్దేశించారు. అయితే పదో తరగతి అర్హత కలిగి 10?25 ఏళ్లు వీఆర్‌వోలుగా పనిచేసిన అనుభవజ్ఞులైన అభ్యర్థులకు ఇది అన్యాయమవుతుంది. వారికి న్యాయం చేయాలంటే పదో తరగతి అర్హతను సరిపడేలా మార్పు చేయాలి. అదేవిధంగా స్క్రీనింగ్ టెస్ట్ నిర్వహణ అనవసరం. వీఆర్‌వోలు ఇప్పటికే గ్రామ పరిపాలనలో అనుభవం కలిగినవారు. టెస్ట్ నిర్వహించడం వారి ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే చర్య అవుతుంది" అని పేర్కొన్నారు. సీనియారిటీని పరిగణలోకి తీసుకోవాలి"గతంలో వీఆర్‌వోలుగా చేసిన సర్వీసును ఇప్పుడు రెవెన్యూ శాఖలో సీనియారిటీగా పరిగణించకపోవడం బాధాకరం. గత ప్రభుత్వంలో వీఆర్‌వోలను వివిధ శాఖలకి తరలించినా, వారు చేసిన సేవను గౌరవించి సీనియారిటీ ఇస్తేనే న్యాయం జరుగుతుంది. అలాగే 514 జీఓ ప్రకారం 40 శాతం సీనియర్ అసిస్టెంట్ పోస్టులను వీఆర్‌వోల ద్వారా భర్తీ చేసేవారు. కానీ తాజా జీఓలో పదోన్నతుల ప్రస్తావన లేకపోవడం తీవ్ర నిరాశకు గురి చేస్తోంది" అని పేర్కొన్నారు.

**మృతుల కుటుంబాలను ఆదుకోవాలి**

"పూర్తిగా రెవెన్యూ శాఖలోకి తిరిగి రావాలనుకునే మృతుల వారసులకు ఉద్యోగావకాశాలు కల్పించాలి. వారి కుటుంబాలను ఆదుకోవడం ప్రభుత్వ బాధ్యత" అని తెలిపారు. ఈ సమావేశంలో మహిళా నేత ప్రతిభ, మల్లేష్, రాజు, అశోక్, విజయ్, హరీష్, మమత, సుష్మిత తదితరులు పాల్గొన్నారు. జీఓ 129లో సవరణలు వచ్చేంత వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని నేతలు హెచ్చరించారు.

# దేవరయాంజాల్‌లో ఘనంగా శ్రీ సీతారామ స్వామి బ్రహ్మోత్సవాలు



ఘనంగా దేవర యంజాల్ స్వామి వారి రథోత్సవం

షామిర్ పేట,మేజర్ న్యూస్ (ఏప్రిల్ 12)ః తూంకుంట మున్సిపల్ పరిధిలోని దేవరయాంజాల్ గ్రామంలో శ్రీ సీతారామ స్వామి వారి బ్రహ్మోత్సవాలు భక్తిశ్రద్ధలతో వైభవంగా కొనసాగుతున్నాయి. శనివారం తెల్లవారు ఝామున స్వామి వారి విమాన రథోత్సవాన్ని ఆలయ ధర్మకర్తల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం చక్రతీర్థం, పూర్ణాహుతి కార్యక్రమాలు భక్తిమయంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో శ్రీ సీతారామ స్వామి దేవస్థానం చైర్మన్ పేండం లక్ష్మి నారాయణ (నానీ), ధర్మకర్తలు ఎల్లెంకి భారతి, నానిగళ్ళ హరి గోపాల్, వలందాసు మురళి గౌడ్, గుడిసెని హరికృష్ణ, భీమిడి సంజీవరెడ్డి (కొండల్ రెడ్డి), తూంకుంట జగదీష్ గౌడ్, దేవస్థానం అర్చకులు, ఎక్స్ అఫీషియో మెంబర్ కందాళ సీతారామచార్యులు ఉత్సవాలను



విజయవంతంగా నిర్వహించారు.పెద్ద సంఖ్యలో భక్తులు రథోత్సవాన్ని తిలకించి స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. గ్రామంలో ఉత్సవాల సందర్భంగా ఆధ్యాత్మిక శోభ అలుముకుంది.ఉత్సవాల్లో మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా రీజినల్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ సభ్యుడు భీమిడి జైపాల్ రెడ్డి, టీపీసీసీ కార్యదర్శి పీసరి మహిపాల్ రెడ్డి, శామీర్‌పేట్ మాజీ యంపీపీ నాలిక యాదగిరి, దేవరయాంజాల్ మాజీ సర్పంచ్ గోల్డ్ శ్రీనివాస్, మేడ్చల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వలందాసు సునీత లక్ష్మి, దేవస్థానం మాజీ చైర్మన్ పన్నాల సుధాకర్ రెడ్డి, జాతీయ కళా మండలి అధ్యక్షుడు ఎన్.వై. అశోక్, మున్సిపల్ బీజేపీ అధ్యక్షుడు పట్నం నర్సింహారెడ్డి, అలాగే మాజీ సర్పంచులు, యంపిటిసిలు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, మాజీ ధర్మకర్తలు, వివిధ పార్టీల నాయకులు హాజరయ్యారు.

# ఆధ్యాత్మికకతతోనే మానసిక ప్రశాంతత

**● పాంబండ గిరి ప్రదక్షిణలో భక్తులు**



గిరి ప్రదక్షిణ చేస్తున్న భక్తులు.

కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (ఏప్రిల్ 12)ఃఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత చేకూరుతుందని హిందూ ఉత్సవ కమిటీ సభ్యులు అన్నారు. శుక్రవారం కుల్కచర్ల మండలం పరిధిలోని బండవెల్కిచర్ల గ్రామ శివారులోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ఏకశిలా పర్వతంపై కోలువై ఉన్న శ్రీ పాంబండ రామ లింగేశ్వర స్వామి స్వాగత ద్వారం వద్ద ప్రత్యేక పూజలు చేసి నాలుగు కిలో మీటర్ల మేర కొండ చుట్టూ గిరి ప్రదక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. ఎంతో పురాతన చరిత్ర కలిగిన శ్రీరామచంద్రుడు స్వయంగా ప్రతిష్టించిన రామలింగేశ్వర స్వామి కొలువైన ఉన్న పాంబండకి ప్రదక్షిణ చేస్తే మంచిదన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు తీసుకోవడం జరిగిందని ఆలయ కమిటీ చైర్మన్ కోట్ల మహిపాల్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో హిందూ ఉత్సవా కమిటీ సభ్యులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# వైభవంగా కాళికాదేవి బ్రహ్మోత్సవాలు..



కాళికాదేవి ఉత్సవాలలో భాగంగా బండ్లు తిరుగుతున్న దృశ్యం.

కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (ఏప్రిల్ 12)ఃకుల్కచర్ల మండల పరిధిలోని కాలమ్మ కాళికాదేవి ఉత్సవాలలో భాగంగా శనివారం పౌర్ణమి రోజున కార్యక్రమాన్ని పురస్కరించుకొని ఉదయం ఉండే అమ్మవారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమాలలో భాగంగా అమ్మవారి శాంతి హోమం, రథోత్సవం కార్యక్రమాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. సాయంత్రం ఆలయం చుట్టు బండ్లు తిరిగాయి. పూజా కార్యక్రమంలో డిసిసి జిల్లా ఉపాధ్యక్షుడు భీంరెడ్డి, మండల మార్కెట్ కమిటీ అధ్యక్షులు ఆంజనేయులు ముదిరాజ్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ భరత్ కుమార్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు బీమ్ భాస్కర్, రామచంద్రయ్య, బోయిని కృష్ణయ్య, కాంగ్రెస్ నాయకులు తదితరులు అమ్మవారిని దర్శించుకున్నారు.



అమ్మవారి ప్రత్యేక పూజలు నిర్వహించి దర్శించుకున్న కాంగ్రెస్ నాయకులు.

# సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు వరం...

**● మార్కెట్ కమిటీ చైర్మన్ బి.ఎస్ ఆంజనేయులు ముదిరాజ్**



లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందిస్తున్న మార్కెట్ కమిటీ చైర్మన్.

కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (ఏప్రిల్ 12)ఃసీఎం రిలీఫ్ ఫండ్ పేద కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని కుల్కచర్ల మార్కెట్ కమిటీ చైర్మన్ బి.ఎస్ ఆంజనేయులు ముదిరాజ్ పేర్కొన్నారు. శనివారం కుల్కచర్ల మండల పరిధిలోని ముజాహిద్ పూర్ లో స్థానిక నాయకులతో కలిసి వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... పేదల వైద్యం కోసం పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి ఎంతగానో కృషి చేస్తున్నారని తెలిపారు. అర్హతగల ప్రతి కుటుంబానికి వైద్యం నిమిత్తం సీఎం సహాయ నిధి నుండి నిధులు మంజూరు చేయిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిసి జనరల్ సెక్రెటరీ చంద్ర భూపాల్ రావు, జిల్లా జనరల్ సెక్రెటరీ, అడ్వకేట్ నర్సింలు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ తుక్య నాయక్,గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు బోయిని కృష్ణయ్య, గ్రామ అధ్యక్షుడు ఎండి షర్ఫుద్దీన్, సోషల్ మీడియా కన్వీనర్ పి భాస్కర్, స్థానిక నాయకులు లక్ష్మయ్య, గుండా బాలకృష్ణ, జిల్లెల్ల చంద్రయ్య, మోహిన్, రవి నాయక్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# సన్న బియ్యం ఫథకం పేదలకు వరం...

**● జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు యు.రవిందర్**



సన్నబియ్యం పథకాన్ని ప్రారంభిస్తున్న రవిందర్.

మర్పల్లి,మేజర్ న్యూస్( ఏప్రిల్12)ఃరేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం ఇవ్వడం పేద,బడుగు బలహీనవర్గాల ప్రజలకు ఎంతో మేలు చేస్తుందనీ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు యు.రవిందర్ అన్నారు.మర్పల్లి మండలంలోని బూచన్‌పల్లి గ్రామంలో సన్న బియ్యం పథకాన్ని ఆయన శనివారం ప్రారంభించారు. శాసన సభాపతి జి.ప్రసాద్‌కుమార్ ఆదేశానుసారం ఈ పథకాన్ని ప్రారంభిస్తున్నట్లు ఆయన తెలిపారు.సన్న బియ్యం పథకం పేద ప్రజలకు ఎంతో మేలు చేస్తుందనీ గతంలో దొడ్డు బియ్యం ఇవ్వడం వలన ఆ బియ్యాన్ని మార్కెట్లో కొందరు అమ్ముకుని సన్న బియ్యాన్ని కొని తినే వారనీ ఇప్పుడు సన్న బియ్యం ఇవ్వడంవలన పేదలు సైతం సన్న బియ్యం తినవచ్చుననీ ఆయన అన్నారు. మనుషలకు ఆహారమే ముఖ్యమనీ మంచి భోజనం సమయానికి చెయ్యడం వలన ఆరోగ్యంగా ఉంటారనీ సి.ఎం రేవంత్‌రెడ్డి సన్నబియ్యం పథకాన్ని ప్రవేశ పెట్టడం మనమందరము ఆయకు రుణపడి ఉన్నామనీ అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులువెంకట్‌రాంరెడ్డి, నర్సింహ్మారెడ్డి, బలవంత్‌రెడ్డి, రాములు,శ్రీనీవాస్,ప్రభాకర్‌రెడ్డి,మహేందర్,మహిళలు పాల్గోన్నారు.

# ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు



హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న భక్తులు.

కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (ఏప్రిల్ 12)ఃకుల్కచర్ల మండల కేంద్రంలోని హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. హిందూ ఉత్సవా కమిటీ ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు ఉదయం నుండి ఆలయానికి పెద్ద ఎత్తున చేరుకొని స్వామివారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు భీంరెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ తమ్మలి రాంచంద్రయ్య, రజక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మోత్కూర్ శ్వేత వెంకటేష్, రజక సంఘం మండల అధ్యక్షుడు రాములు, మాలే వెంకటయ్య గౌడ్, లింగంగారి రాములు గౌడ్, శ్రీనివాస్, నాగని బిచ్చయ్య, కాటన్ పల్లి అంజిలయ్య, నిరటి సంజీవ్, ప్రేమ్ కుమార్, మురళీ, గణేష్, ప్రవీణ్, శివ ప్రసాద్, గోపాల్, అంజి, ఆలయ అర్చకులు శ్రీకాంత్, చంద్రకాంత్ తదితరులు ఉన్నారు.

# యువత స్వయం ఉపాధి పై మక్కువ పెంచుకోవాలి : ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి





ఆమనగల్లు, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 12)నిరుద్యోగ యువతీ యువకులు ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా తమకు నచ్చిన వృత్తిని ఎంచుకొని స్వయం ఉపాధి తో ఎదగాలని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి చెప్పారు. శనివారం ఆమనగల్లులో ఫ్యాన్సీ స్టోర్ ను ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ మహిళల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తున్నట్లు వివరించారు. నాయకులు మంగ్లీ రాములు, ధనుంజయ, మానయ్య, విజయ్, శ్రీకాంత్, శ్రీశైలం, రవీందర్, ఫరీద్, దుకాణ నిర్వాహకులు స్పందన వెంకటేష్ పాల్గొన్నారు. అనంతరం నూతనంగా ప్రారంభించిన ఫ్యాన్సీ స్టోర్ లో రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ ప్రత్యేక పూజలు చేశారు. నాయకులు అప్పం శ్రీను, సుభాష్, సతీష్, సైదులు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వాన్ని పెట్టుబడిదారులు నడిపిస్తున్నారు

**- డబ్బులతో ప్రజాస్వామ్యాన్ని కొనలేము - ప్రజలే అవినీతిని అరికట్టాలి - అవేర్ సంస్థ సేవలు అభినందనీయం...మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి**



మహేశ్వరం, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 12):ప్రభుత్వాలను పెట్టుబడుదారులు కార్పొరేట్ శక్తులు నడిపిస్తున్నాయని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం మహేశ్వరం మండలంలోని మొహబ్బత్ నగర్ గ్రామ రెవెన్యూ పరిధిలో అవేర్ లో నిర్వహించిన అవినీతి - న్యాయస్థానం జరిగిన సెమినార్ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా యెన్నం శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో గత పాలకులు చేసిన తప్పులను ప్రస్తుత పాలకులు కూడా చేస్తున్నారన్నారు. డబ్బులతో ప్రజాస్వామ్యాన్ని కొనలేమన్నారు. వ్యాపారం లాగా ప్రభుత్వాన్ని డబ్బులు పెట్టి పదవులు కొనుకుంటున్నారన్నారు. తెలంగాణలో జరిగే అన్యాయాన్ని యువత అడ్డుకోవాలన్నారు. ఎమ్మెల్యేగా పోటీ చేయాలంటే 20 - 25 కోట్లు రూపాయలు ఖర్చు చేస్తే ఎమ్మెల్యేలుగా చైతన్యవంతమైన తెలంగాణ గడ్డలో డబ్బులు డబ్బులు పెట్టే దౌర్భాగ్య పరిస్థితి ఉందన్నారు. సమాజంలో జరిగే తప్పుడు పనులు, అవినీతి, అన్యాయాలను, దోపిడీని విద్యార్థులు ఖండిం చాలన్నారు. అవినీతిని అరికట్టాలంటే యువతరం చేతుల్లోనే ఉందా ఉందన్నారు. అవేర్ సంస్థ గత 50 సంవత్సరాల నుంచి పేద ప్రజలకు విద్య, వైద్యంను అందిస్తూ అనేక సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీ యమన్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, ట్రైకార్ చైర్మన్ బెల్లయ్య నాయక్ మాట్లాడుతూ... ప్రస్తుతం న్యాయస్థానాలలో అవినీతి పెరిగి పోయిందన్నారు. భారత సామాజిక వ్యవస్థలోనే అవినీతికి మూలం ఉందన్నారు. అవినీతిపై చట్టాలు ఎన్ని చేసినా ఆచరణలో మార్పు రాలేదన్నారు. ఈ కార్యక్రమంలో ఆవేర్ సంస్థ చైర్మన్ మాధవన్, న్యాయని పుణులు క్రాంతి కిరణ్, ప్రొఫెసర్ నాగేశ్వర్ రావు, బిజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కడారి జంగయ్య యాదవ్, అవేర్ సంస్థ ప్రతినిధులు రాజ్యవర్ధన్ రెడ్డి, వరుణ్, వెంకన్న, విద్యార్థులు పాల్గొన్నారు.

# చౌదరి గూడెంలో బిజెపి రాష్ట్ర జిల్లా ముఖ్య నాయకుల సమావేశం



జిల్లేడు- చౌదరి గూడ: మేజర్ న్యూస్:( ఏప్రిల్.13): మండల కేంద్రము లో నీ బిజెపి కార్యాలయంలో శనివారం నాడు మండల బిజెపి అధ్యక్షుడు ఎది ర రాజు ఆధ్వర్యములో సమావేశం నిర్వంచారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గోగిరెడ్డి లచ్చి రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యుడు కోనేరు శ్రీనివాస్ లు పాల్గొన్నారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లచ్చిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలు దృష్టిలో పెట్టుకొని ఎన్నికల్లో బిజెపి పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని ఆయన తెలిపారు. ప్రతి కార్యకర్త,. క్రియాశీల సభ్యులకు, మరియు భుత్ కమిటీ అధ్యక్షు ల కు దిశ, నిర్దేశం చేశాడు. అనంతరం జిల్లా కార్యవర్గ సభ్యులు కోనేరు శ్రీనివాస్ మాట్లాడుతూ మండలంలోని ప్రతి గ్రామం లోని ప్రజలకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాల ను లబ్ధిదారులకు పంపిణీ కార్యక్రమం మంచిగా జరుగుతుందా అని వివరించాలని ఆయన తెలిపారు. రాష్ట్రంలో బియ్యం పంపిణీ చేశేది కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ప్రతి ఒక్క రీ కి 5. కేజీల బియ్యం పంపిణీ చేస్తుందని, ఈ రాష్ట్రం కేవలం ఒక కేజి బియ్యం పంపిణీ చేస్తుందని ఆయన తెలిపారు. ఏదిఏమైనా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి పార్టీ గెలుపే లక్ష్యంగా చేసుకు నాలని ఆయన అన్నారు. ప్రతి గడపకు వెళ్లి బిజెపి పార్టీకి ప్రజల మద్దతు కూడా గట్టెల చేయాలని ఆయన సూచించారు. ప్రతి అంశాన్ని ప్రజలకు అవగాహన పెంపొందించుకోవాలి ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గొల్ల మల్లేష్, మండల పరిధిలోని అన్ని గ్రామాల భూత్ అధ్యక్షులు, క్రియాశీల సబ్యులు తదితరులు

# నేరరహిత సమాజ నిర్మాణంలో పోలీసుశాఖ కృషి వెలకట్టలేనిది

**బదిలిపై వెళ్తున్న సి.ఐ శివప్రసాద్‌ను, కడ్తాల్ నూతన సి.ఐ గంగాధర్‌లను సత్కరించిన మాజీ జడ్‌పిటిసి దశరథ్‌నాయక్, మాజీ సర్పంచ్‌లు లక్ష్మీనర్సింహ్మారెడ్డి, సులోచనసాయిలు**



కడ్తాల్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 12): నేరరహిత సమాజ నిర్మాణంలో, ప్రజలకు శాంతియుత జీవనం అందించడానికి పోలీసుశాఖ 24గంటల పాటు నిరంతరంగా చేస్తున్న కృషి వెలకట్టలేనిదని కడ్తాల్ మాజీ జడ్‌పిటిసి, లంబాడహక్కుల పోరాటసమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు జర్పుల దశరథ్‌నాయక్, కడ్తాల్ మాజీ సర్పంచ్, సర్పంచ్‌ల ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షులు గూడూరు లక్ష్మినర్సింహ్మారెడ్డి, మక్తమాధారం మాజీ సర్పంచ్ ముదివెంటి సులోచనసాయిలు అన్నారు. ఈ మేరకు కడ్తాల్ పోలీస్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా గత 18నెలలుగా సేవలందించి బదిలీపై వెళ్తున్న సి.ఐ శివప్రసాద్‌కు అదే విధంగా కడ్తాల్ నూతన సి.ఐగా బాధ్యతలు చేపట్టిన సి.ఐ గంగాధర్‌లను శనివారం స్థానిక నాయకులతో కలిసి మాజీ జడ్‌పిటిసి, మాజీ సర్పంచ్‌లు పూలమాలలు శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా సి.ఐ శివప్రసాద్ మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు అందించిన సేవలను వారు గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, పోలీసు సిబ్బంది ఉన్నారు.

## ఏప్రిల్ 14 మద్యం దుకాణాలు బంద్ చేయాలి - పెరుమాండ్ల రమేష్



యాచారం, మేజర్ న్యూస్ (12 ఏప్రిల్ ): రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జయంతి ఏప్రిల్ 14 మద్యం షాపులు బంద్ చేయాలనీ మాల మహానాడు మండల ఉపాధ్యక్షుడు పెరుమాండ్ల రమేష్ కోరారు. శనివారం యాచారం మండల కేంద్రంలో విలేకర్ల సమావేశం నిర్వహించిన పెరుమాండ్ల రమేష్, ఈ సందర్భంగా మాట్లాడుతూ...భారత దేశ శ్రేయస్సు కోసం అహర్నిశలు శ్రమించి పోరాడిన మహనీయుల జయంతి వేడుకలకు మద్యం షాపులు బంద్ చేసి వారు చేసిన ఘనత, వారి బాటలో నడవల్సిన తీరు ఎంతో మందికి ఆదర్శంగా తెలుపుతామని, వారి ఆశయాల సాధనలో ముందు ఉంటామని తెలిపారు. అలాంటి మహనీయుల్లో బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం, దేశ రాజకీయ, సామాజిక సమగ్రత కోసం తన జీవితాన్ని అంకితం చేసి, ప్రపంచంలోనే అతి గొప్ప రాజ్యాంగాన్ని భారత దేశనికి అందించి ప్రపంచ మన్ననలు పొందిన డాక్టర్ భీమ్ రావ్ అంబేద్కర్ జయంతి ఏప్రిల్ 14 న మద్యం షాపులు బంద్ చేయాలని, వారికి గొప్ప నివాళులు అర్పించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు.

## బాధిత కుటంబాన్ని పరామర్శించిన డోకూరి



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 12) : మండల పరిధిలోని గట్టు ఇప్పలపల్లి గ్రామానికి చెందిన పల్లపు రాములు గత కొవత కాలంగా అనారోగ్యంతో బాదపడుతూ శనివారం మృతి చెందడం జరిగింది. రాములు మృతి విషయం తెలుసుకొని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు డోకుర్ ప్రభాకర్ రెడ్డి బాదిత కుటుంబాన్ని పరమార్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తు బాదిత కుటుంబానికి తన వంతు సహకారంగా 3వేల రూపాయలు ఆర్థిక సాయం కాంగ్రెస్ సీనియర్ నాయకులు రేణురెడ్డి ద్వార అందజేశారు. ఈ కార్యక్రమంలో గాదే రేణు రెడ్డి, మట్ట అంజయ్య, ఎస్సీ సెల్ మాజీ మండల అధ్యక్షుడు ఏదుల శంకర్, వడ్డే విజయ్, వడ్డే పాండు, తదితరులు పాల్గొన్నారు.

## భీం దీక్ష ముగింపు సభకు ప్రజలంతా తరలిరావాలి

**– మాడ్గుల మండల బిఆర్ఎస్ అధ్యక్షులు ఏమిరెడ్డి జైపాల్‌రెడ్డి**



మాడ్గుల, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 12): తలకొండపల్లి క్రాస్ రోడ్ లో ఆదివారం భీం దీక్ష ముగింపు సభను స్వేరోస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు మాడ్గుల మండల బిఆర్ఎస్ అధ్యక్షులు ఏమిరెడ్డి జైపాల్‌రెడ్డి తెలిపారు. సాయంత్రం 6గంటలకు ప్రారంభమై అర్ధ రాత్రి 12గంటల వరకు నిర్వహించే ఈ కార్యక్రమానికి మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు, పార్టీలకతీతంగా నాయకులు, కార్యకర్తలు తరలివచ్చి విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈమేరకు శనివారం ఏమిరెడ్డి మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ ప్రతి ఒక్కరిలో దాగివున్న సృజనాత్మకమైన శక్తికి అడుగడుగునా అడ్డుపడే మనిషిలోని భయాన్ని దహనం చేయడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు. భీం దీక్ష ముగింపు సభ అనంతరం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించడం జరుగుతుందని ఏమిరెడ్డి వివరించారు. ఈ కార్యక్రమానికి ప్రజలు, నాయకులు, కార్యకర్తలంతా తరలివచ్చి విజయవంతం చేయాలని ఏమిరెడ్డి జైపాల్‌రెడ్డి కోరారు.

# దేశం కోసం పనిచేసే వ్యక్తి నరేంద్ర మోడీ...

- అన్ని గ్రామాలకు కేంద్ర నిధులు
- రాబోవు స్థానిక ఎన్నికల్లో గట్టి పోటీచేస్తాం
- పార్లమెంట్ సభ్యుడు కొండ విశ్వేశ్వర్‌రెడ్డి
- అభివృద్ధి పనులను ప్రారంభం చేసిన ఎంపి కొండా



పెద్దేముల్ మండల గాజీపూర్‌లో సీసీ రోడ్డు పనులను ప్రారంభోత్సవం చేస్తున్న ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి.

పెద్దేముల్, మేజర్‌న్యూస్(ఏప్రిల్ 12 ): దేశం కోసం పని చేసే వ్యక్తి భారత ప్రధాని నరేంద్ర మోడీ అని చేవేళ్ల పార్లమెంట్ సభ్యుడు కొండ విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు. శనివారం పెద్దేముల్ మండల మంబాపూర్, గాజీపూర్,నర్సపూర్ గ్రామాలల్లో ఎంపీ నిధులతో మంజురైన సీసీ రోడ్డు పనులను ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలో మోడీ నాయకత్వంలో అనేక సంక్షేమ పథకాలు అమలు చేసిందన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేసిన పథకాలను ప్రజల వద్దకు తీసేకెళ్లాలని కార్యకర్తలకు వివరించారు. దీంతో రాబోవు స్థానిక ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ (బీజేపీ) నుండి పోటి చేసుకునే వ్యక్తిని గెలిపించుకునేందుకు అవకాశం ఉంటుందన్నారు.పల్లె నుండి పట్నం వరకు అమలవుతున్న ప్రతి పథకంలో కేంద్ర ప్రభుత్వ నిధులు ఉన్నాయన్నారు.బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రమేష్‌కుమార్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలల్లో భారతీయ జనతా పార్టీ భలం పెరుగుతుందన్నారు.తాండూరు నియోజక వర్గంలోని ప్రతి గ్రామం నుండి రాబోవు స్థానికి ఎన్నికల్లో పోటీ చేసేందుకు కృషి చేస్తున్నామన్నారు.భారత ప్రధాని నరేంద్ర మోడీ చేస్తున్న ప్రతి అభివృద్ధి కార్యక్రమాలను, ప్రతి పథకాన్ని



మంబాపూర్ గ్రామంలో ప్రారంభోత్సవం చేస్తున్న ఎంపీ విశ్వేశ్వర్‌రెడ్డి.

ప్రజలకు తప్పకుండా చేరవేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళ మోర్చ కార్యదర్శి, తాండూరు మాజీ మున్సిఫల్ కౌల్సలర్ సాహు శ్రీలత , బీజేపీ జిల్లా అధ్యక్షుడు రాజశేఖర్‌రెడ్డి, మాజీ కౌన్సలర్ అంతారం లలిత, జిల్లా ప్రధాన కార్యదర్శి క్రిష్ణ ముదిరాజ్‌తో పాటు పలువురు మాట్లాడుతూ తాండూరు నియోజక వర్గంలో రాబోవు రోజుల్లో భారతీయ జనతా పార్టీ జెండా ఎగురవేయడం ఖాయమన్నారు.ప్రతి గ్రామంలో నరేంద్ర మోడీ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను చూసి ప్రజలు ఎంతో అనందంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ చైర్మన్ గాజీపూర్ నారాయణరెడ్డి , మాజీ సర్పంచ్ తలారీ వీరప్ప, జిల్లా కార్యవర్గ సభ్యులు భరీష్‌గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు వీరేశం, ప్రధాన కార్యదర్శి రాంచేంద్రయ్య, తడకల శ్రీనివాస్‌రెడ్డి, మహిపాల్‌రెడ్డి, ఉప్పరి రవి, ఉప్పరి వీరేశం, మల్లేశం, సంగమేశ్వర్, శజవరాజ్, నరసింహ, భూమ, పరుశరాం, కృష్ణ, ఆంజీతో పాటు వివిధ గ్రామాల కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గోన్నారు.



మాట్లాడుతున్న ఎంపీ కొండ విశ్వేశ్వర్‌రెడ్డి.

# రాజాగ్యం మార్పునకు బీజేపీ కుట్ర...

- పదేళ్ల నుండి అధికారంలో ఉన్నా బీజేపీ ప్రజలకు చేసింది ఏమి లేదు
- తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి.

పెద్దేముల్, మేజర్‌న్యూస్(ఏప్రిల్ 12 ): కేంద్రంలో అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీ (బీజేపీ) ప్రభుత్వం రాజ్యాంగాన్ని మారుస్తామని కుట్ర పన్నుతుందని తాండూరు ఎమ్మెల్యే ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి అన్నారు. శనివారం పెద్దేముల్ మండల తట్టెపల్లి, ఓంల్లానాయక్‌తండాతో పాటు పలు గ్రామాలల్లో ఏర్పాటు చేసిన జైబాపు, జైభీమ్ ,జై సంవిధాన్ అభియాన్ రాజ్యాగం పరిరక్షణ యాత్రలో ఎమ్మెల్యే ముఖ్యఅథితిగ హజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి , ఇన్‌చార్జీలు ఫహీం ఖురేషి, రాజీవ్‌రెడ్డిలు పాల్గోని మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం చట్ట సభ వేధికగా రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబెద్కర్ గారిని అవమానించడం పాటు రాజ్యాంగాన్ని మారుస్తామని బీజేపీ కుట్ర పన్నుతుందన్నారు.రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబెద్కర్ ఎంతో శ్రమకూర్చి రచించిన రాజ్యాంగంతోనే బడుగు, బలహీన వర్గాలకు ఎంతో ప్రయోజనాలు దక్కుతున్నాయన్నారు.పదేళ్ల నుండి అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం దేశ ప్రజలకు ఏమి చేశారని వారు ప్రశ్నించారు.మతాల మధ్య చిచ్చు పెట్టి ఐక్యంగా ఉన్నా ప్రజలను రె చ్చగొట్టి విడగోట్టుతుందని విమర్శించారు. రాజ్యాంగ పరిరక్షణ కోసం పాటు పడుతున్న







ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని తెలియచేశారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంతురెడ్డి గారి అధ్వర్యంలో సంక్షేమం, అభివృద్ధిలో ముందంజలో ఉందన్నారు. బీజేపీ పార్టీ ఎన్ని కుతుంత్రలు చేసిన ప్రజలు నమ్మో స్థితిలో లేరన్నారు. ఏడాది కాంగ్రెస్ పాలనలో పల్లెలు, గిరిజన తండాలు అభివృద్ధి జరుగుతున్నాయన్నారు.ఏ ప్రభుత్వం చేయని అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వం చేసి చూయించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు ధారాసింగ్, గోపాల్, నారాయణరెడ్డి, ఆంజయ్య, శోభరాణి ,లోంక నర్సిములు, సునితబాయి, మల్లెశం, రియాజ్‌తో పాటు తదితరులు పాల్గోన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

కొడంగల్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 12):
కొడంగల్ పట్టణంలోని గాంధీనగర్‌లో ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందిన పల్లెగిరి మల్కప్ప కుటుంబాన్ని యూత్ కాంగ్రెస్ జాతీయ కో ఆర్డినేటర్ కృష్ణంరాజు శనివారం పరామర్శించారు. కుటుంబానికి తన వంతుగా ఆర్థిక సహాయం అందించారు. బాధిత కుటుంబాలకు అండగా ఉంటానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు కృష్ణంరాజు, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.



## నాగారంలో గావ్ చలో బస్తీ చలో కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు వివేకానంద రెడ్డి



గ్రామంలో స్వచ్ఛ భారత్ చేస్తున్న వివేకానంద రెడ్డి.

ధారూర్,మేజర్‌న్యూస్(ఏఫ్రిల్ 12)ఃగావ్ చలో చలో బస్తీ చలో అభియాన్ కార్యక్రమంలో భాగంగా శనివారం మండల పరిధిలోని నాగారం గ్రామంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు కె.వివేకానంద రెడ్డి పర్యటించారు.ఈ సందర్బంగా ఆయన గ్రామంలోని బీజెపీ కార్యకర్తలు ,నాయకులు,ప్రజలతో కలిసి దేవాలయాల దగ్గర స్వచ్ఛభారత్ చేశారు.అదే విధంగా చెరువులు, కుంటలు పరిశీలించారు. పశువుల వైద్యశాల, బస్తీ దవఖాన సందర్శించారు.పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి మంజూరు చేయించిన బిఎస్ఎన్ఎల్ సెల్ టవర్ పనులను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ బూత్ కమిటీ అధ్యక్షులు మేడిగా మహేష్, ,సూర్యకాంత్ మండల నాయకులు మహేందర్ చారి, పురుషోత్తం, కుమ్మరి మహేష్, అనంతి ,కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.





పశు వైద్యాశాలను పరిశీలిస్తున్న దృశ్యం.

## గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం



సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న పీఏసీఎస్ చైర్మన్, కాంగ్రెస్ నాయకులు

బొంరాస్‌పేట్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 12) : గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యమని పీఏసీఎస్ చైర్మన్ జయక్రిష్ణ, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నర్సిములుగౌడ్ అన్నారు. శనివారం బొంరాస్‌పేట్ మండల కేంద్రంలో రూ.10 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు వారు భూమి పూజ చేశారు. గ్రామాల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులకు ప్రభుత్వం నిధులు మంజూర్ చేస్తుంద ని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రాంచంద్రారెడ్డి, నర్సిములుయాదవ్, సంతోష్‌కుమార్, మైనోద్దీన్, నర్సిములు, శేఖర్, కలీం, హాజీబాబా, కిష్టప్ప, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హనుమాన్ జయంతి



ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న తండావాసులు

బొంరాస్‌పేట్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 12): బొంరాస్‌పేట్ మండలంలోని బొట్లవనితండా పరిధిలోని దేవులనాయక్ తండాలో శనివారం హనుమాన్ జయంతిని ఘనంగా నిర్వహించారు. తండాలోని శ్రీ శివాంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బల్‌రాం, నెహ్రూనాయక్, శంకర్‌నాయక్, నేనావత్ శంకర్‌నాయక్, మున్న, విజయ్, ప్రేమ్‌సింగ్, రాకేశ్, తండావాసులు పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రాంతాలకు మెరుగైన రవాణా సౌకర్యం...

● మద్దుల్ తండాకు రూ. కోటి 50 లక్షలతో బీటీ రోడ్డుకు శంకుస్థాపన ● రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్



సేవాలాల్ మహారాజ్‌ను దర్శించుకున్న స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్.



బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ప్రసాద్ కుమార్.

కోటపల్లి, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 12): గ్రామీణ ప్రాంతాలకు మెరుగైన రవాణా సౌకర్యం కోసం రోడ్ల నిర్మాణాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. శనివారం నియోజకవర్గ పర్యటనలో భాగంగా కోట్ పల్లి మండలంలో పర్యటించి పిడబ్ల్యూడి రోడ్డు నుండి బార్వాద్ తాండా, మద్గుల తండా వరకు కోటి 50 లక్షల వ్యయంతో నిర్మించే బి.టి. రోడ్డు పనులకు కు ఆయన శంకుస్థాపన చేశారు. ముందుగా సేవాలాల్ మహారాజ్ మందిరాన్ని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంతాలకు సౌకర్యం సులువుగా ఉండేందుకు రోడ్ల నిర్మాణాలు కల్పించడం జరుగుతుందని అన్నారు. ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న సన్న బియ్యం పంపిణీ పట్ల ప్రజలు తమ ఆనందం వ్యక్తం చేస్తున్నారని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ ముందుకు వెళుతుందని స్పీకర్ ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఆర్. నర్సింగ్ నాయక్, గ్రామ పార్టీ నాయకులు రాజు నాయక్, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామ పెద్దలు ఉన్నారు.

# కాంగ్రెస్ పాలనలో రాష్ట్రంలో ఆటోడ్రైవర్ల ఆత్మహత్యలు చూస్తున్నాం

● మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్




సమావేశంలో మాట్లాడుతున్న ఈటెల రాజేందర్.



ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(ఏప్రిల్ 12) : రాష్ట్రంలో ఇప్పటి వరకు అన్నదాతలు ఆత్మహత్యలే చూశాము. కాని తాజాగా ఆటో డ్రైవర్ల ఆత్మహత్యలు మొదలైయ్యాయని, ఇందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానిదే బాధ్యత అని మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ అన్నారు. పోచారం మున్సిపాలిటీ పరిధి అన్నోజిగూడలోని రాష్ట్రీయ విద్యాకేంద్రంలో రెండు రోజుల భారతీయ ప్రైవేటు ట్రాన్స్‌ఫోర్ట్ మజ్దూర్ మహాసంఘ్ 7వ త్రైవార్షిక అఖిల భారత మహాసభలు ప్రారంభం సందర్భంగా ఆయన పాల్గొని మాట్లాడుతూ ఆర్టిసి బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించిన ప్రభుత్వం ఆటో డ్రైవర్ల సంక్షేమాన్ని విస్మరించడంతో నేడు ఆటో డ్రైవర్లు ఆత్మహత్యలు చేసుకోవల్సిన పరిస్థితి ఏర్పడిందని మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం డ్రైవర్ల సమస్యల పరిష్కారాలు, సంక్షేమానికై ప్రత్యేక దృష్టి సారిస్తుందని గుర్తు చేశారు. దేశం నలుమూల నుండి దాదాపు 400 మంది ప్రతినిధులు రెండు రోజుల సదస్సులో పాల్గొన్నారని తెలిపారు. అంతకు ముందు సంఘం జాతీయ అధ్యక్షుడు హిరణ్య పాండ్యా మాట్లాడుతూ భారతీయ మజ్దూర్ సంఘ్ ఇప్పుడు దేశంలోనే నెంబర్ వన్ సంఘంగా నిలిచిందని, దేశంలో అనుకూల వాతావరణం ఉన్నందున బీఎంఎస్ అనుబంధ యూనియన్ల విస్తరణకు మరింత కృషి చేయాలని పిలుపునిచ్చారు. డ్రైవర్ల రోడ్డు ప్రమాదాలల్లో మరణిస్తే వారి కుటుంబ సభ్యులకు అండగా నిలిచే విధంగా రూ.10లక్షల ప్రమాధ బీమా, సామాజిక భద్రత, కనీస వేతనాల అమలుకు పోరాడుతుందని గుర్తు చేశారు. రాష్ట్ర అధ్యక్షుడు కలాల్ శ్రీనివాస్ మాట్లాడుతూ అసంఘటిత కార్మికుల కోసం బీఎంఎస్ నిరంతరత పోరాడుతుందని, కమ్యూనిస్టు యూనియన్లు కార్మికుల నుండి డబ్బులు వసూల్ చేసి టీవి చానల్ పెట్టి పబ్బం గడుపుకుంటున్నాయని విమర్శించారు. ఈ కార్యక్రమంలో బీపీటీఎంఎం మహాసభ జాతీయ అధ్యక్షుడు ఆశిష్ దత్తా, ప్రధాన కార్యదర్శి రవిశంకర్ అల్లూరి, దక్షిణ క్షేత్ర బాధ్యులు దురైరాజ్, జాతీయ నాయకులు విఆర్ వాత్సాయన్, మల్లేషం, బీఎంఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాంరెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రెటరి రామోహన్ తదితరులు పాల్గొన్నారు.

# పేదల కడుపు నింపుతున్న సన్నబియ్యం

● కందాడ మాణిక్యం ఇంట్లో భోజనం చేసిన ఎమ్మెల్యే



భోజనం చేస్తున్న ఎమ్మెల్యే



మాణిక్యం కుటుంబ సభ్యులతో ఎమ్మెల్యే

చేవెళ్ల, మేజర్‌న్యూస్(ఏప్రిల్ 12) ః మూడు పూటలా పేదల కడుపు నింపేందుకు ప్రభుత్వం సన్నబియ్యం పంపిణీ చేస్తుందని ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. శనివారం చేవెళ్ల గ్రామానికి చెందిన కందాడ మాణిక్యం ఇంట్లో ప్రభుత్వం పంపిణీ చేసిన సన్నబియ్యంతో కుటుంబ సభ్యులతో కలిసి ఎమ్మెల్యే మధ్యాహ్న భోజనం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... పేదల కడుపు నింపేందుకు ప్రభుత్వం సన్నబియ్యం పథకం ప్రారంభించిందని, సన్నబియ్యంతో పేదలు మూడుల పూటలా తృప్తిగా భోజనం చేస్తున్నారని తెలిపారు. సన్నబియ్యంతో పేద ప్రజల ఇంట్లో ప్రతి రోజు పండుగ చేసుకుంటున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటుందన్నారు. బడుగు, బలహీన వర్గాల అభివృద్ధికి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందన్నారు. పేద కుటుంబం కందాడ మాణిక్యం కుటుంబ సభ్యులతో కలిసి భోజనం చేయడం చాలా సంతోషంగా ఉందని, వంటలు బాగా చేశారని, తృప్తి భోజనం చేశాయని తెలిపారు. ఈకార్యక్రమంలో చేవెళ్ల, ముడిమ్యాల సహకార సంఘం చైర్మెన్లు దేవర వెంకట్‌రెడ్డి, గోనె ప్రతాప్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు బండారి ఆగిరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మెన్ గడ్డమీది పెంటయ్యగౌడ్, వైస్ చైర్మెన్ బేగరి రాములు, టీపీసీసీ సంయుక్త కార్యదర్శి బి.శ్రీనివాస్‌గౌడ్, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ లక్ష్మారెడ్డి, మాజీ సర్పంచులు భీమయ్య, జనార్దన్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ గుండాల రాములు, సీనియర్ నాయకులు కృష్ణారెడ్డి, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కార్తీక్‌రెడ్డి, మాజీ అధ్యక్షులు మద్దెల శ్రీనివాస్, నాయకులు దుర్గాప్రసాద్, పొట్ట దయాకర్, సుశాంత్ తదితరులు ఉన్నారు.

## ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలి

● కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి
● కందుకూరులోని సార్లరావుపల్లిలో పెద్దమ్మ తల్లి దేవాలయం విగ్రహ ప్రతిష్టాపన



ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి

కందుకూరు, మేజర్‌న్యూస్ ( ఏప్రిల్ 12): ప్రతి ఒక్కరు భగవంతుని సేవ చేస్తూ ఆధ్మాతిక చింతనలో మునిగి ఉండాలని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. శనివారం కందుకూరు మండలం సార్లరావులపల్లి గ్రామంలో స్వయంబు పెద్దమ్మతల్లి నూతన విగ్రహ ప్రతిష్టాపన, ధ్వజస్థంభ శిఖిర ప్రతిష్టాపన కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఎమ్మెల్యేకు వేదపండితులు పూర్ణకుంభంలో స్వాగతం పలికారు. అనంతరం కసిరెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యనిర్వహకులు మాజీ సర్పంచ్, ఆలయ చైర్మన్, బంజార సేన రాష్ట్ర అధ్యక్షులు జర్పుల రజితప్రవీణ్ నాయక్ శాలువతో సన్మానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఈ సృష్టిలో దైవమర్గాన్ని మించింది మరొకటి లేదని అన్నారు. దేవాలయం దర్శనం మానసిక ప్రశాంత, సన్మార్గంలో నడుచుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో మాజీ ట్రైకర్ చైర్మన్ రామచంద్రానాయక్, మాజీ జడ్పీటీసీ ధశరథ నాయక్, లక్పతినాయక్, నాగరాజు, శ్రీను, శ్రీరామ్, మాజీ సర్పంచ్ గోవర్ధన్ నాయక్, భక్తులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవ్ రామ్ విగ్రహాల ఆవిష్కరణ..



మణికొండ మేజర్ న్యూస్ (ఏప్రిల్ 12)ః మణికొండ మున్సిపల్‌లోని శివాజి నగర్ కమ్యూనిటి హాల్ వద్ద ఏర్పాటుచేసిన డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవ్ రామ్‌ల విగ్రహాలను ముఖ్యఅతిథిగా మాజీ కౌన్సిలర్ రామక్రిష్ణారెడ్డి పాల్గొని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ప్రపంచంలోనే అత్యంత మేదావుల్లో డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవ్ రామ్ ఒకరుగా నిలిచారన్నారు. వారు చేసిన సేవలను గుర్తు చేసుకొని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మణికొండ మాజీ సర్పంచ్ యాలల నరేష్, నార్సింగి మార్కెట్ కమిటి డైరెక్టర్ ఏర్పుల కుమార్, లక్ష్మీ శ్రీ, నాయకులు శ్రవణ్‌కుమార్, విజయారెడ్డి, గంగాధర్, అంబేద్కర్ సంఘం అధ్యక్షులు కాల్వ రమేష్, అంబేద్కర్ సంఘం నాయకులు గంగోల్లు బాబు, కొడిచెర్ల నరసింహ నర్సింగ్‌రావు మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హనుమాన్ జయంతి



యాలాల, మేజర్ న్యూస్ :(ఏప్రిల్ 12) మండలం పరిధిలోని జుంటుపల్లి, పగిడిపల్లి గ్రామంలో శ్రీ ఆంజనేయ స్వామి ఆలయాల్లో హనుమాన్ జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఆంజనేయ స్వామి ఆలయంలో వైభవంగా వేడుకలు జరిగాయి. స్వామి వారికి ఉదయం విశేష అభిషేక పూజలతో ప్రత్యేక పూజలు, నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ధూప దీప నైవేద్యం ఆలయ ప్రధాన అర్చకులు జుంటుపల్లి తమలి అశోక్ ఆధ్వర్యంలో పూజలు జరిగాయి. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

# చీర్యాలలో స్మశానవాటిక అభివృద్ధికి ఈటల హామీ..

● స్మశాన వాటిక ప్రహరీ గోడ, స్నానాల గదుల నిర్మాణానికి ఎంపీ ఈటలకు వినతి



కీసర ,మేజర్ న్యూస్ (ఏప్రిల్ 12): కీసర మండలంలోని దమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిధిలోని చీర్యాల గ్రామం అభివృద్ధి దిశగా అడుగులు వేస్తోంది... గ్రామంలోని నాట్కన్ చెరువు పక్కన ఉన్న సామూహిక శ్మశానవాటికకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన కోసం గ్రామస్థులు మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ ని శనివారం ఆశ్రయించారు. శ్మశానవాటిక చుట్టూ ప్రహరీ గోడ నిర్మాణం, మహిళల కోసం ప్రత్యేకంగా స్నానాల గదుల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలంటూ మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్‌కు గ్రామస్థులు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమాన్ని బీజేపీ జిల్లా రూరల్ అధ్యక్షుడు బుద్ది శ్రీనివాస్ నేతృత్వం వహించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ తుంగ ధర్మేందర్, రూరల్ బీజేపీ ప్రధాన కార్యదర్శి, మాజీ ఉపసర్పంచ్ జిల్లాల తిరుమల్ రెడ్డి, మాజీ వార్డు సభ్యులు సింగిరెడ్డి హనుమంత్ రెడ్డి, రాంరెడ్డి, గ్రామ పెద్దలు సింగిరెడ్డి కృష్ణా రెడ్డి, బాల్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, శశిధర్ రెడ్డి తదితరులు ఎంపీని కలిసి సమస్యలపై వివరించారు. చివరి ప్రయాణంలో గౌరవం తప్పనిసరిప్రతి ఒక్కరి చివరి ప్రయాణం గౌరవంగా ఉండాలి. అందుకు శ్మశానవాటికలో మౌలిక సదుపాయాలు అవసరం, అని గ్రామస్థులు అభిప్రాయపడ్డారు. మహిళల కోసం స్నానాల గదులు, శ్మశానవాటిక చుట్టూ భద్రత కోసం ప్రహరీ గోడలు అవసరమని వారు పేర్కొన్నారు. ఈటల హామీవినతిపత్రం అందుకున్న ఎంపీ ఈటల రాజేందర్, ప్రజల సమస్యలపై చురుకుగా స్పందించారు. గ్రామాల అభివృద్ధి మాకు ప్రాధాన్యం. అవసరమైన నిధులు మంజూరు అయ్యేలా సంబంధిత అధికారులతో చర్చిస్తా, అని హామీ ఇచ్చారు. భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలుగ్రామ పెద్దలు మాట్లాడుతూ .. గతంలో శ్మశానవాటిక నిర్లక్షణకు గురైంది. ప్రస్తుతం అది అభివృద్ధి దిశగా కదులుతోందని పేర్కొన్నారు.

# అభివృద్ధి-సంక్షేమం బీజేపీతోనే సాధ్యం

● మాజీ చైర్మన్ చంద్రా రెడ్డి
● నాగారంలో ఘనంగా బస్తి చలో కార్యక్రమం





కీసర, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 12): బీజేపీ రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన "బస్తి చలో" కార్యక్రమం భాగంగా నాగారం మున్సిపాలిటీలో కార్యక్రమం శనివారం ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ బీజేపీ అధ్యక్షుడు కొండబోయిన నాగరాజు యాదవ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా బీజేపీ జాతీయ మాజీ కౌన్సిల్ సభ్యులు యం. సత్యనారాయణ నివాసానికి నాయకులు వెళ్లి ఘనంగా సన్మానించారు. అనంతరం ఆర్ఎల్ నగర్ వార్డు కార్యాలయం వద్ద పారిశుద్ధ్య కార్మికులకు సన్మానం నిర్వహించారు. వారి కోసం ప్రత్యేకంగా అల్పాహారం ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మున్సిపల్ మాజీ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి మాట్లాడుతూ.. "46 ఏళ్ల రాజకీయ జీవితంలో కార్యకర్తల సేవే బీజేపీని నడిపించింది. యం. సత్యనారాయణ జాతీయ స్థాయిలో చేసిన సేవలు మరువలేనివి. ఆయన కుటుంబానికి మా పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుంది" అని తెలిపారు. అలాగే, కరోనా సమయంలో పరిశుద్ధ కార్మికులు చేసిన సేవలు అపూర్వమన్నారు. "సమాజంలో వీరిని చిన్నచూపు చూడకూడదు. వీరి సేవలతోనే ప్రజల జీవనం సక్రమంగా సాగుతుంది" అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సభ్యులు మునిగంటి సురేష్, బొమ్మిడి బుచ్చిరెడ్డి, జిల్లా బీజేపీ కార్యదర్శి గణపురం శ్యామ్ సుందర్ శర్మ, మాజీ ఎంపిటిసి తరిగొప్పుల బలరాం,మాజీ కౌన్సిలర్లు బుద్ధవరం లక్ష్మీ, బిజ్జ శ్రీనివాస్ గౌడ్‌లు, మామిడి జంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు ఎం. సత్యనారాయణకు ఆర్థిక సాయం అందించారు. మాజీ కౌన్సిలర్ బిజ్జ శ్రీనివాస్ గౌడ్ రూ.5,000, సురేష్ రూ.5,000, రవీందర్ రెడ్డి రూ.10,000 చొప్పున అందించారు.

## తెలంగాణ ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బుర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌కి శుభాకాంక్షలు తెలిపిన నాయకులు



కీసర, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 12): ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు అట్టడుగు వర్గాలకు అందే విధంగా ప్రతిఒక్కరు కృషి చేయాలని తెలంగాణ ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బుర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్ అన్నారు. తెలంగాణ ముదిరాజ్ జర్నలిస్ట్ నాయకులు నేడు మర్యాద పూర్వకంగా కలిసిచైర్మన్ ను సన్మానించడం జరిగింది. ముదిరాజ్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ముదిరాజ్ ల అభ్యున్నతికి కోసం నిరంతరం కృషి చేస్తానని చైర్మన్ స్పష్టం చేశారు. పార్టీ పటిష్ఠత కోసం నిరంతరం కృషి చేసినందుకు ముఖ్యమంత్రి గుర్తించి ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ గా నియమించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి హార్ధిక శుభాకాంక్షలు ధన్యవాదాలు తెలిపారు. వెనకబడిన ముదిరాజ్ ల ఆభ్యున్నతికి ముఖ్యమంత్రి దేశంలో నే మొట్టమొదటి సారిగా ముదిరాజ్ కార్పొరేషన్ ఏర్పాటుచేయడం సంతోషం గా ఉందని చైర్మన్ అభినందించారు. ముదిరాజ్ లకు సంఘంలో గుర్తింపు వచ్చే విధంగా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ నాయకులు, టియుడబ్ల్యు (ఐజెయు) మేడ్చల్ జిల్లా కోశాధికారి బర్ల భిక్షపతి ముదిరాజ్(టివి5) చింత శ్రీనివాస్ ముదిరాజ్ జర్నలిస్ట్ సంఘం కార్యదర్శి (ఏ.బి.ఎన్), సత్యనారాయణ (సాక్షి) ప్రముఖ పారిశ్రామిక వేత్త ప్రభాకర్ ముదిరాజ్, సంజీవ్ ముదిరాజ్ కాంగ్రెస్ నాయకులు పలువురు పాల్గొన్నారు.

## తాండూరులో ఘనంగా హనుమాన్ జయంతి

● వేడుకల్లో పాల్గొన్న పలువురు ప్రముఖులు, ఇతరులు



ర్యాలీలో పాల్గొన్న భక్తులు

తాండూరు మేజర్ న్యూస్ (ఏప్రిల్ 12):

తాండూరు పట్టణంలో శనివారం నాడు హనుమాన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని వివిధ దేవాలయాలు ఉదయం నుంచి సాయంత్రం వరకు భక్తులతో కిక్కిరిసి పోయాయి. దేవాలయాల వద్ద ప్రముఖులతో పాటు భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. రైల్వే స్టేషన్ దగ్గరలోని స్టేషన్ హనుమాన్ మందిర్ నుంచి పట్టణంలోని ప్రధాన విధులగుండా జయంతి వేడుకలు నిర్వహిస్తూ ర్యాలీ నిర్వహించారు. హిందూ ఉత్సవ కేంద్ర కమిటీ తోపాటు పలు హిందూ ఉత్సవ కమిటీ ల ఆధ్వర్యంలో వేడుకలు జోరుగా సాగాయి. ఈ వేడుకల్లో తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, తాజా మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి తోపాటు నేతలు:బాల్ రెడ్డి, నర్సింహులు,బంటు వేణుగోపాల్,తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## టెక్నాలజీతో తిరిగొచ్చిన మొబైళ్లు...

● షామీర్పేట పోలీసుల మానవీయతకు... ప్రజల నుంచి ప్రశంసలు




బాధితుడికి మొబైల్ ఫోన్‌లను అందజేస్తున్న దృశ్యం

షామీర్పేట, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 12): మరోసారి సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకుంటూ ప్రజలకు సేవ చేయడంలో షామీర్పేట పోలీసులు అభినందనీయ కార్యాన్ని నిర్వహించారు. సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ సాయంతో గతంలో పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లను గుర్తించి, శనివారం వాటిని అసలైన యజమానులకు తిరిగి పోలీసులు అందజేశారు. ఈ కార్యక్రమంలో షామిర్ పేట పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ శ్రీనాథ్ నేతృత్వంలో ఎస్ఐలు పరశురాం, దశరథ్, సైబర్ క్రైమ్ విభాగానికి చెందిన కానిస్టేబుల్ సుధా మాధురి తదితరులు పాల్గొన్నారు. పోలీసుల ఈ మానవీయ సేవకు బాధితులు హర్షం వ్యక్తం చేశారు. "మా కోసం ఇలా కృషి చేసి, మళ్లీ ఫోన్లను అందజేసిన షామీర్పేట పోలీసులకు మా హృదయపూర్వక కృతజ్ఞతలు," అని ఒక బాధితుడు భావోద్వేగంతో తెలిపారు.

## తాండూరులో రెండు టెంపుల్స్‌కు పాలక మండళ్ళు నియామకం

● నియామక పత్రాలు ఇచ్చిన ఎమ్మెల్యే బుయ్యాని



తాండూరు మేజర్ న్యూస్ (ఏప్రిల్ 12) తాండూరు పట్టణంలోని రెండు దేవాలయాలకు పాలక మండళ్ళు ఖారారు అయ్యాయి. ఈ మేరకు శనివారం నాడు స్థానిక ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో వారి వారికి నియామకం పత్రాలు అందజేశారు. పట్టణంలోని పొట్లి మహారాజ్ దేవాలయం చెర్మన్ గా ఎస్.ప్రసాద్ గౌడ్, శ్రీ నాగరేశ్వర స్వామి దేవాలయం చెర్మన్ గా డి.సతీష్ కుమార్ ను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. చెర్మన్ లతో పాటు ఆయా దేవాలయాలకు పలువురు సభ్యులను కూడా నియమించింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మాట్లాడుతూ దేవాలయాల అభివృద్ధికి కొత్త పాలక మండళ్ళు కృషి చేయాలి అని పేర్కొన్నారు. తనవంతు అన్నీ సహాయ సహకారాలు అందిస్తా అని ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. పాలక మండళ్ళ ప్రతినిధులు ఎమ్మెల్యేకు ధన్యవాదములు తెలిపారు.

## మోత్కూర్‌లో హనుమాన్ జయంతి



దోమ, మేజర్‌న్యూస్ (ఎప్రిల్ 12): మోత్కూర్ గ్రామంలో శనివారం హనుమాన్ దేవాలయంలో ఏర్పాటు చేసిన హనుమాన్ జయంతి పూజా కార్యక్రమంలో పాల్గొని తీర్థ ప్రసాదాలను స్వీకరించిన దేవాలయ కమిటీ చైర్మన్ రాజేశ్వరమ్మ. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు,కమిటీ సభ్యులు, భజన మండలి సభ్యులు,యువకులు, గ్రామస్తులు,హిందూ బంధువులు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

# సామాజిక న్యాయ సాధన ఛాంపియన్ జయప్రదం చేయాలి



శంషాబాద్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 12) : సీఐటీయూ ఆధ్వర్యంలో శంషాబాద్ మండల కేంద్రంలో సామాజిక న్యాయ సాధన ఛాంపియన్ నియోజకవర్గ స్థాయి బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈకార్యక్రమానికి సీఐటీయూ జిల్లా నాయకుడు నీరటి మల్లేష్ అధ్యక్షత వహిస్తూ ఈనెల 6 నుండి ఏప్రిల్ 14 వరకు తెలంగాణ రాష్ట్రంలో సామాజిక న్యాయసాధన క్యాంపియన్ సందర్భంగా రాజేంద్రనగర్ నియోజకవర్గంలో ఉన్న మండలాల నాయకులు శంషాబాద్ కు ఈ కార్యక్రమానికి రావడం జరిగింది ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు జే రుద్రకుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ... ప్రపంచంలో ఎక్కడా లేని కుల వ్యవస్థ మన భారత దేశంలోనే ఉన్నదని అన్నారు. శాస్త్ర సాంకేతిక రంగాలలో ఎంతో పురోభివృద్ధి సాధించినప్పటికీ సాటి మనిషిని మనిషిలాగా చూడలేని దుర్మార్గపు స్థితి నేటికీ కొనసాగడం అమానుషం కులం మతం ప్రాంతం లింగ బేధం లాంటి సామాజిక రుగ్మతలు మన దేశంలో ప్రజల్ని కార్మిక వర్గాన్ని ఐక్యం కానివ్వకుండా గారికి అడ్డంగా ముళ్లకంచెల ఉన్నాయి దోపిడి వర్గాల ప్రయోజనాల కోసం పాలకవర్గాలు కార్మిక వర్గంలో సున్నితమైన ఈ అంశాలను ముందుకు తెస్తున్నారు దాంతో కార్మిక వర్గ ఐక్యతను విచ్ఛిన్నం చేసి దోపిడి వర్గాలు తమ ప్రయోజనాలను కాపాడుకుంటున్నాయి సమాజంలో అన్ని రకాల దోపిడీ అణచివేత వివక్షలకు వ్యతిరేకంగా పోరాడి వీటి నుండి శ్రామిక వర్గాన్ని విముక్తి చేసి పెట్టుబడిదారు సమాజానికి ప్రత్యమ్యంగా కార్మిక వర్గ రాజ్యాన్ని స్థాపించాలని లక్ష్యంతో పి ఐ టి యు ఆవిర్భావం నుంచి పనిచేస్తున్నదని అన్నారు సామాజిక అణిచివేత వివక్ష దోపిడీలకు వ్యతిరేకంగా సమరశీల పోరాటాలతో శ్రామిక వర్గ ఐక్యత కోసం సిఐటియు కృషి చేస్తున్నది అని అన్నారు. సమాజంలో సగభాగముగా ఉన్న మహిళలపై హింస రెట్టింపు స్థాయిలో పెరిగింది అనేక కేసుల్లో బాధితులపై హత్యలు అత్యాచార ఘటనలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నది అని అన్నారు మనదేశంలో రోజుకు 86 పైగా అత్యాచారాలు అత్యాచార కేసులు వెలుగులోకి వస్తున్నాయి ప్రతి గంటకు 49 అమానుష ఘటనలు జరుగుతున్నాయి. ఈ విధంగా భారతదేశంలో కార్మికులకు గాని మహిళలకు గాని భారతదేశంలో ఉన్న పేదలకు గాని ఎటువంటి రక్షణ లేకుండా మతం పేరుతో ఆగడాలు జరుగుతున్నది రోజు చూస్తూనే ఉన్నాము అందుకని రాజ్యాంగం ప్రకారము జ్యోతిరావు పూలే అంబేద్కర్ ల స్ఫూర్తిని అందరము అర్థం చేసుకొని భారతదేశంలో మతకుల లింగ ప్రాంత భేదాలకు వ్యతిరేకంగా పనిచేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు కే వై ప్రణయ్, శంషాబాద్ మండలం మున్సిపల్ కార్మికులు సూపర్వైజర్లు మున్సిపాలిటీ మండల కార్మిక సంఘం అధ్యక్షుడు ప్రవీణ్, రాజేంద్రనగర్ మండల కార్యదర్శి భాస్కర్, గండిపేట్ మండల కార్యదర్శి ప్రవీణ్, రాజేంద్రనగర్ మండల నాయకులు ఆటో యూనియన్ నాయకులు ఏపూరి పవన్ కుమార్, జయేందర్, నర్సింగ్ రావు, గోపాల్, సంపత్, యాదమ్మ, ఇందిరా, సుజాత, రావేలా రాములు, నరసింహ మహిళా నాయకురాలు అనిత తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ రాజ్యాంగా పరిరక్షణ గాంధీ శాంతి సందేశం



- ప్రజలందరికి చేరవేయడమే ధ్యేయం
- జై బాపు జై భీమ్ జై సంవిధాన్ నినాధంతో గడప గడపకు పాదయాత్ర
- మండల కాంగ్రెస్ అధ్యాక్షులు డోకూరి ప్రభాకర్‌రెడ్డి



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ ( ఏప్రిల్ 12): భారతదేశ నేడు విపత్కర పరిస్థితులు ఎదుర్కొంటుందని గత 10 సంవత్సరాలకు పైగా దేశాన్ని పాలిస్తున్న బిజెపి రాజ్యాంగాన్ని అవమానపరుస్తూ రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీస్తూ అప్రజాస్వామ్య పాలన కొనసాగిస్తుందని భారతదేశ ఉజ్వల భవిష్యత్తు కోసం కాంగ్రెస్ పార్టీ ఏఐసీసీ నినాదమైన జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ నినాదాలు ప్రజల్లోకి పెద్ద ఎత్తున తీసుకెళ్ళి గడప గడపకు పాదయాత్ర చేపట్టాలని మండల కాంగ్రెస్ అధ్యాక్షులు డోకూరి ప్రభాకర్‌రెడ్డి, ఆమన్‌గల్లు వ్యవసాయ మార్కెట్ చైర్మెన్ యాట గీత నర్సింహ్మ ముదిరాజ్, మండల ఇంచార్జి ఏనుగ జంగారెడ్డిలు అన్నారు. శనివారం మండల కేంద్రం సమీపంతోని దేవకి గార్డెన్లో మండల కాంగ్రెస్ అధ్యాక్షులు డోకూరి ప్రభకర్‌రెడ్డి అధ్యక్షతన మండల కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సన్నాహక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. సమావేశానికి కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షులు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజ్యాంగం ప్రకారం ప్రజాస్వామ్య వ్యవస్థలను కాపాడుతూ గౌరవిస్తూ పాలన చేయాల్సిన పాలకులు నేడు వ్యవస్థలను నాశనం చేస్తూ తమ ఆధీనములో తీసుకొని ప్రజాస్వామ్య స్ఫూర్తిని కాలరాస్తున్నారన్నారు. దేశ ప్రజలకు సమాన హక్కులు సమన్యాయం కల్పించాల్సిన పాలకులు రాజ్యాంగం ఇచ్చిన సెక్షను కాలరాస్తూనే నేటి బిజెపి పాలకుల తీరు తీవ్ర అక్షేపనియంగా ఉందని, రాజ్యాంగం ఇచ్చిన మతసామరస్యాన్ని కాలరాస్తూ, కట్టు, బొట్టు, తిండి, పూజ, అన్నిటి పైన ఆక్షలు పెడుతూ ప్రజల హక్కులకు భంగం కలిగిస్తుందని ఆరోపించారు. అందుకే ఆల్ ఇండియా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున కార్గే ఆధ్వర్యంలో కాంగ్రెస్ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ నేతృత్వంలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమాలతోపాటు రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రను వెంటనే కొనసాగించి క్షేత్రస్థాయిలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని కోరారు. మండల కాంగ్రెస్ అధ్యాక్షులు డోకూరి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ ఈ నెల 15వ తారీకు మండల పరిదిలోని వెంకటాపూర్‌తాండా నుండి గడప గడపకు పాదయాత్ర చేపట్టడం జరుగుతున్న నేపథ్యంలో ప్రతి కాంగ్రెస్ కార్యకర్త పాల్గొని విజయవంతం చేయాలన్నారు. పార్టీ కోసం పనిచేసిన వారికే గుర్తింపు ఉంటుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జై బాపు జై భీమ్, జై సంవిధాన్ కోఆర్డినేటర్ జంగారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ యాట గీత నరసింహ, పీసీసీ కార్యదర్శి శ్రీనివాస్‌గౌడ్, సేవాధళ్ రాష్ట్ర కార్యదర్శి కాస్గుల ధశరథం, పిఏసీఎస్ చైర్మెన్ కేశవరెడ్డి, కిసాన్ సెల్ రాష్ట్ర కార్యదర్శి మోహన్‌రెడ్డి, ఏఎంసి డైరెక్టర్లు అంజయ్యగుప్త, అజీమ్, వెంకట్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అద్యాక్షులు యాట నర్సింహ్మ ముదిరాజ్, శతాబ్ది టౌన్ షీప్ చైర్మెన్ కాసు శ్రీనివాస్‌రెడ్డి, ఎన్‌ఎస్‌యూఐ మండల అధ్యాక్షులు రమేష్‌నాయక్, నరేష్‌ముదిరాజ్, మాజీ ఎంపిటీసీలు శ్రీనివాస్‌మూర్తి, అంబాజీ, రాములు, యాదయ్య, మైనార్టీ సెల్ అధ్యాక్షులు ఆరీప్, కాంగ్రెస్ యువజన నాయకులు జనార్ధన్‌రెడ్డి, రవిదర్‌నాయక్, రవిందర్‌యావ్, డేవిడ్, డిగ్రీ కృష్ణ, హరిమోహన్‌రెడ్డి, మలేష్, పాండు, రాజురెడ్డి, యాదగిరి, గణేష్, కార్యకరక్తలు, తదితరులు పాల్గోన్నారు.

# చిన్నారి కుటుంబానికి ఆర్థిక సహాయం



షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 12): ప్రమాదవ శాత్తు గాయపడి మృతిచెందిన చిన్నారి కుటుంబానికి తమ వందుగా ఆర్ధిక సహాయం అందజేసి మానవతా దృక్పదాన్ని చాటుకున్నారు. కేశంపేట మండల కేంద్రానికి చెందిన చిర్ర శృతి(4) ప్రమాదవశాత్తు గాయపడి శనివారం మృతి చెందింది. గ్రామస్థుల ద్వారా విషయం తెలుసుకున్న మాజీ జెడ్పిటిసి తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి రు.5 వేలు, సీనియర్ జర్నలిస్ట్ గుండ్రాతి రమణ గౌడ్ రు. 5 వేల ఆర్ధిక సహాయాన్ని చిన్నారి కుటుంబ సభ్యులకు అంద జేసి సంతాపం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గుండ్రాతి పాండు గౌడ్, ఎడ్మ హరికిషన్ రెడ్డి, ఎడ్మ సురేందర్ రెడ్డి, పోలెపోగు మురళిమోహన్, తిమ్మగళ్ల కృష్ణయ్య, తిమ్మగళ్ల రామచంద్రయ్య, చిర్ర యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## శంషాబాద్‌లో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు





శంషాబాద్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 12) : శంషాబాద్ మున్సిపల్ మండల పరిధిలోని హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. అన్ని హనుమాన్ దేవాలయాలో ఉదయం నుంచి పూజా కార్యక్రమాలు నిర్వహించి అనంతరం మండల వ్యాప్తంగా హనుమాన్ శోభాయాత్రలు నిర్వహించారు. శంషాబాద్లోని అమ్మపల్లి సీతారామచంద్రస్వామి దేవాలయం వద్ద కొలువైన భారీ అభయాంజనేయ స్వామి విగ్రహానికి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బుక్క వేణుగోపాల్ పూజా కార్యక్రమాలు నిర్వహించి అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అన్నప్రసాదాలు స్వీకరించి తరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు కార్యకర్తలు భక్తులు నర్కూడ గ్రామ ప్రజలు భారీగా పాల్గొన్నారు.

## తూర్పాటి ఆంజనేయ స్వామి ఆలయంలో ఘనంగా జయంతి వేడుకలు





శంషాబాద్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 12) : హనుమాన్ జయంతి సందర్భంగా నర్కుడ తూర్పాటి ఆంజనేయ స్వామి ఆలయంలో ఘనంగా జయంతి వేడుకలు మల్కారం పిఏసిఎస్ చైర్మన్ డీసీసీబీ డ్కెరెక్టర్ బూర్కుంట సతీష్ ఆద్వర్యంలో నిర్వహించారు. ఉదయం నుంచి బూర్కుంట సతీష్ కుటుంబ సమేతంగా ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బక్తులకు అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నర్కుడ గ్రామ ప్రజలు ఆంజనేయ స్వామి బక్తులు భారీగా పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## నూతన వధూవరులకు కాంగ్రెస్ నాయకుల శుభాకాంక్షలు



మాడ్గుల, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 12): మాడ్గుల మండలం నర్సంపల్లి గ్రామపంచాయతి పరిధిలోని చెట్లగుట్టతాండకు చెందిన నేనావత్ బుజ్జి, నేనావత్ నానునాయక్ దంపతుల కుమార్తే మమత వివాహం రవీందర్ నాయక్‌తో శనివారం ఇదే తాండలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ నాయకులు నేనావత్ రవినాయక్, లంబాడహక్కుల పోరాటసమితి జిల్లా కార్యవర్గసభ్యులు జరావత్ లాలునాయక్‌లతో పాటు గిరిజన సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి అభినందించారు. నూతన వధూవరులను ఆశీర్వదించినవారిలో నాయకులు అరుణ్‌నాయక్, గణేష్‌నాయక్, ప్రవీణ్‌నాయక్, ప్రవీణ్, శివ, వినోద్, మహేష్, మోహన్, గణేష్, సిద్దు, గణేష్, పవన్, కళ్యాణ్ తదితరులు ఉన్నారు.

# రాజ్యాంగ పరిరక్షణ కోసమే జై బాపు, జై భీమ్

● దోమ కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు మాలి విజయ్ కుమార్ రెడ్డి ● కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పట్లోళ్ల రాఘవేందర్ రెడ్డి




పోతిరెడ్డిపల్లి గ్రామంలో జై భీమ్, జై బాపు ,జై సంవిధాన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు.

దోమ, మేజర్ న్యూస్ (ఎప్రిల్ 12)ః జై బాపు,జై భీమ్, జై సంవిధాన్ అనే నినాదంతో రాజ్యాంగ పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఇచ్చిన పిలుపు మేరకు శనివారం దోమ మండల పరిధిలోని పోతిరెడ్డిపల్లి, రాకొండ, ఊటుపల్లి, తిమ్మాయిపల్లి తదితర గ్రామాలలో జై బాపు,జై భీమ్,జై సంవిదాన్ అభియాన్ రాజ్యాంగ పరిరక్షణ యాత్రలో దోమ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి మాలి విజయ్ కుమార్ రెడ్డి, పట్లోళ్ల రాఘవేందర్ రెడ్డి పాల్గొన్నారు. పోతిరెడ్డిపల్లి, రాకొండ, ఊట్ పల్లి, తిమ్మాయిపల్లి గ్రామలో మహాత్మా గాంధీ, అంబేద్కర్ వాళులర్పించారు. అనంతరం అక్కడి నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ పూలమాలవేసి విగ్రహానికినివాళులర్పించారు.స్వాతంత్ర్య పోరాటంలో కాంగ్రెస్ పార్టీ చేసిన సేవలు,స్వాతంత్ర్యం వచ్చాక దేశంలో తమ ప్రభుత్వం చేసిన అభివృద్ధి గురించి,రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేశారు.కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగాన్ని అవమానిస్తున్న తీరు గురించి వివరించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు మాలి విజయ్ కుమార్ రెడ్డి, పట్లోళ్ల రాఘవేందర్ రెడ్డి,మాట్లాడుతూ. పేద,బలహీన వర్గాల ప్రజల ఆకాంక్షలు నెరవేరటం యాత్ర యొక్క ముఖ్య ఉద్దేశం అని పార్లమెంట్ సాక్షిగా రాజ్యాంగాన్ని బీజేపీ పార్టీ అనగదొక్కాలని చూస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో పరిగి మార్కెట్ కమిటీ డైరెక్టర్ శాంత్ కుమార్, దోమ మండల యూత్ అధ్యక్షులు, జి.శ్రీకాంత్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బంగ్లా యాదయ్య గౌడ్, రమేష్ గౌడ్, కోళ్ల సురేష్,మొగులయ్య గౌడ్, సురేందర్ రెడ్డి, గోవర్ధన్,బద్రి,రాఘవేంద్ర రెడ్డి, మాజీ సర్పంచ్ లక్ష్మయ్య,మాజీ ఉప సర్పంచ్ కొత్త జంగయ్య,మజ్జిగ వెంకటయ్య, కొత్త చంద్రయ్య కొత్త అంజయ్య, బండి నరసింహులు, బండి వెంకటయ్య,బండి రమేష్, బండి వెంకటయ్య, బండి నరసింహులు, బండి జంగయ్య, చాపల నవీన్, బండి వెంకటయ్య, చాపల నరసింహులు, కావాలి రామచంద్రయ్య, పి సురేందర్, మజ్జిగ రాజు, కావలి లక్ష్మయ్య,,చాపల ఆనంద్,మజ్జిగ మైపాల్, చాపల శ్రీనివాస్, పిల్లి వెంకటయ్య, బండి శ్రీనివాస్, బండి బుజ్జయ్య, కాజా మైనదిన్, వెంకట్రాంరెడ్డి, బండి రాములు, కొత్త వెంకటయ్య, కావలి ఆంజనేయులు,రాజేష్ రెడ్డి,వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



రాకొండ గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కి పూలమాలతో




# భారత రాజ్యాంగ రక్షణ ప్రతి పౌరుడు కృషి చేయాలి

● తెలంగాణ ఫుడ్ కార్పోరేషన్ చైర్మన్ ఫహీం




ప్రతిజ్ఞన చేస్తున్న నాయకులు, కార్యకర్తలు.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(ఏప్రిల్ 12) : భారత రాజ్యాంగాన్ని రక్షించుకోవాల్సిన అవసరం ప్రతి పౌరుడిపై ఉందని తెలంగాణ ఫుడ్ కార్పోరేషన్ చైర్మన్ ఫహిం అన్నారు. పోచారం మున్సిపాలిటీ పరిధి అన్నోజిగూడ శ్రీ లక్ష్మి నర్సింహా స్వామి కాలనీలో కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం జై బాపు, జై భీమ్, జై సంవిదాన్ కార్యక్రమంలో భాగంగా భారత రాజ్యంగ రక్షణ పాదయాత్రలో టీపీసీసీ ఉపాధ్యక్షుడు, నియోజకవర్గం ఇన్‌చార్జీ తోటకూర వజ్రేష్ యాదవ్‌తో కలసి ఫహిం పాల్గొని మాట్లాడుతూ గడప గడపకు ఈ కార్యక్రమాన్ని తీసుకవెళ్ళాలని సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు చేరే విధంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బి బ్లాక్ అధ్యక్షుడు వేముల మహేష్ గౌడ్, మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ బాలగోని వెంకటేష్ గౌడ్, మాజీ అధ్యక్షుడు సింగిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి మెట్టు గణేష్ యాదవ్, ఉపాధ్యక్షులు దేవేందర్, బద్రీ హేమంత్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఇటిక్యాల కృష్ణారెడ్డి, టీపీసీసీ ఎస్సీ సెల్ కన్వీనర్ వల్లమల్ల ప్రవీణ్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఎర్ర రాజు, మహిళా అధ్యక్షురాలు మాధవి, ఓబిసిసెల్ కన్వీనర్ చంద్రకాంత్, సోషల్ మీడియా కన్వీనర్ నాగరాజు గౌడ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బద్దం మల్లికార్జున్ రెడ్డి, నాయకులు పోలగోని సహదేవ్ గౌడ్, కొంతం శంకర్ రెడ్డి, బద్దం శ్రీనివాస్ రెడ్డి, నవాబ్, నరేష్ గౌడ్, బద్దం నర్సింహా రెడ్డి, బోజిరెడ్డి, మాధవరెడ్డి, నర్సింగ్, రమేష్ గౌడ్, నానావత్ సురేష్ నాయక్, మెట్టు నర్సింహా రెడ్డి, నాగులపల్లి శ్రీనివాస్, జాఫర్ హుస్సేన్, తిరుమల్ రెడ్డి, భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఏఐవైఎఫ్ సహాయ కార్యదర్శి లొట్టి చందు మరణం పార్టీకి తీరని లోటు – జిల్లా కార్యదర్శి డిజి సాయిలు



సీపీఐ పార్టీ జెండాలతో అంతిమ యాత్ర.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(ఏప్రిల్ 12) : సీపీఐ మండల కార్యదర్శి లొట్టి ఈశ్వర్ కుమారుడు, ఘట్‌కేసర్ మండల ఏఐవైఎఫ్ సయా కార్యదర్శి లొట్టి చందు మరణం పార్టీకి తీరని లోటు అని సీపీఐ పార్టీ మేడ్చల్ జిల్లా కార్యదర్శి డిజి సాయిలు అన్నారు. పోచారం మున్సిపాలిటీ పరిధి అన్నోజిగూడ రాజీవ్ గృహకల్ప కాలనీలో నివాసం ఉంటున్న ఘట్‌కేసర్ మండల సీపీఐ పార్టీ కార్యదర్శి లొట్టి ఈశ్వర్ కుమారుడు ఏఐవైఎఫ్ మండల సహాయ కార్యదర్శి చందు(23) గత రెండు రోజుల క్రితం రైలు ప్రమాధానికి గురై గాంధీలో చికిత్స పొందుతూ మృతి చెందగా కాలనీలో జరిగిన అంత్యక్రియలకు జిల్లా కార్యదర్శి సాయిలు, సహాయ కార్యదర్శులు దామోదర్ రెడ్డి, ఉమా మహేష్, జిల్లా కార్యవర్గం సభ్యులు పాల్గొని సంతాపం తెలిపి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. పార్టీ యువ నాయకుడిని కోల్పోవడం బాధకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గం సభ్యులు శంకర్ రావు, శంకర్, హరినాద్ రావు, స్వామి, వెంకట్ రెడ్డి, ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కల్లూరి ధర్మేంద్ర, మేడ్చల్ జిల్లా కార్యదర్శి టి.సత్య ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కర్రె రాజేష్, సీపీఎం జిల్లా నాయకులు ఎన్.సబిత, కౌన్సిల్ సభ్యులు శ్రీనివాస్, ప్రమీల, మాధవి, మహాలక్ష్మి, గిరిజ, రాములు గౌడ్, దండు రమేష్, నిమ్మల నర్సింహా, సంపంగి శివ, దుర్గ ప్రసాద్, నర్సింహా, మహేష్, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## యుఎస్ఎలోని క్విన్నిపియాక్ యూనివర్సిటీలో కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్‌లో అకడమిక్ ఎక్సలెన్స్ అవార్డును అందుకున్న సిరందాస్ హరిక.....




వికారాబాద్,మేజర్‌న్యూస్(ఏప్రిల్ 12)ఃయుఎస్ఎ(అమెరిక)లోని హామ్డాన్ నగరం – కనెక్టికట్ రాష్ట్రంలోని క్విన్నిపియాక్ విశ్వవిద్యాలయంలో ఎంఎస్ కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్‌లో అకడమిక్ ఎక్సలెన్స్ అవార్డును వికారాబాద్ డిపిఎం సిరందాస్ శ్రీనివాస్ పెద్ద కుమార్తె సిరందాస్ హరిక అందుకున్నారు. క్యూయు స్కూల్ ఆఫ్ కంప్యూటింగ్ – ఇంజనీరింగ్ తన మొట్టమొదటి గ్రాడ్యుయేట్ విద్యార్థి ప్రతిభ గుర్తింపు కార్యక్రమాన్ని నిర్వహించించారు.ఎంఎస్ కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్‌లో విభాగంలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చినందుకు సిరందాస్ హారికకు అవార్డును అందజేశారు.కంప్యూటర్ సైన్స్‌లో అకడమిక్ ఎక్సలెన్స్ కోసం ఫ్యాకల్టీ అవార్డును అందుకున్నందుకు సిరందాస్ హారికకు యూనివర్సిటీ అద్యానకులు,అధికారులు అభినందనలు తెలిపారు.

## దమ్మాయిగూడలో వైభవంగా హనుమాన్ జయంతి

● భక్తులకు పూజ స్టోర్స్ అన్నదానం



కీసర, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 12)ః హనుమాన్ జయంతిని పురస్కరించుకొని దమ్మాయిగూడ లో పూజ స్టోర్ యాజమాన్యం హనుమాన్ టెంపుల్ వద్ద అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు పడాల యాదగిరి గౌడ్ మాట్లాడుతూ... హనుమాన్ జయంతి సందర్భంగా అన్నదానం చేయటం అభినందనీయమని అన్నారు. హనుమాన్ ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని తెలిపారు. ఈ సందర్భంగా హనుమాన్ శోభాయాత్రను దమ్మైగూడలో నిర్వహించారు. కార్యక్రమంలో దమ్మైగూడ మాజీ కౌన్సిలర్ పడాల అనురాధ యాదగిరి గౌడ్, హనుమాన్ భక్తులు పాల్గొన్నారు.

## నూతనంగా నిర్మించిన సీసీ రోడ్లను ప్రారంభించిన ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి



అక్కంపల్లి సీసీ రోడ్డు ప్రారంభించిన ఎంపీ

యాలాల మేజర్ న్యూస్ (ఏప్రిల్ 12)ః మండలం పరిధిలోని అక్కంపల్లిలో ఎంపీ నిధులతో నిర్మించిన సీసీ రోడ్డు రూ 5,లక్షలు జుంటుపల్లి పంచాయతీ గ్రామంలో రూ 5, లక్షల శనివారం చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండ విశ్వేశ్వర్ రెడ్డి ఎంపీ నిధులతో సీసీ రోడ్లను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలోబీజేపీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ రాజశేఖర్, బిజెపి రాష్ట్ర కార్యదర్శి యు రమేష్ కుమార్, మాజీ ఎంపీపీ బాలేశ్వర్ గుప్తా, బీజేపీ మండల అధ్యక్షులు ఆకుల శివకుమార్, తాండూరు సుదర్శన్ గౌడ్ జుంటుపల్లి వెంకట్ అక్కంపల్లి మాజీ సర్పంచ్ రమేష్ గౌడ్, దస్తప్ప, జుంటుపల్లి నారాయణరెడ్డి యువకులు పాల్గొన్నారు.



జుంటుపల్లిలో సిసి రోడ్డు ప్రారంభించిన ఎంపీ

# క్షణికావేశం...!

▶▶ పరీక్ష ఏమౌతుందోనని ఒకరు.. పెద్దలు మందలించారని మరొకరు

▶▶ షాద్‌నగర్‌లో ఇద్దరు విద్యార్థినుల ఆత్మహత్య


ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న మేఘన


ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న ప్రణీత

షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 12) : క్షణికావేశంలో యువత తీసుకునే నిర్ణయాల కారణంగా వారి తల్లితండ్రులకు శోకం తప్పడంలేదు. ఏది మంచి ఏది చెడు తెలుసుకోవడంలో తమ ఆలోచనలకు పదును పెట్టకుండా ప్రతి చిన్న విషయాన్ని పెద్ద సమస్యగా తీసుకుని ఆత్మహత్యలకు పాల్పడి తనువుచాలిస్తున్నారు. ఇంచుమించు ఇలాంటి షాద్‌నగర్ పట్టణంలో ఒకే రోజు రెండు సంఘటనలు చోటుచేసుకున్నాయి. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం షాద్‌నగర్ మున్సిపల్ పరిదిలోని చటాన్‌పల్లిలో నివాసం ఉంటున్న కటికెల శ్రీరాములు, మంజుల దంపతుల కుమార్తె ప్రణీత (18) ఇటీవలే ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షలు రాసింది. పరీక్షలు ముగిశాక ఇంట్లో ఉంటున్న ప్రణీత తాను రాసిన పరీక్షల ఫలితాలు ఎలా ఉండబోతాయోనని శనివారం ఆందోళనతో తన పుట్టిన రోజు నాడే ఇంటిలోని బాత్‌రూమ్ గదిలోనే ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుని తనువు చాలించింది. ఈ విషయమై ఏఎస్ఐ గోపాల్ కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు. ఇదిలా ఉండగా నవాబ్‌పేట మండలం కాకర్జాల గ్రామానికి చెందిన జంగయ్య తన కుటుంబ సభ్యులతో పట్టణంలోని విజయ్‌నగర్ కాలనీలో నివాసం ఉంటున్నాడు. అయితే ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం పూర్తి చేసిన తన కూతురు మేఘన (19) ఫోన్‌లో మాట్లాడుతుండగా మందలించారు. అనంతరం రోజు వారి కార్యక్రమాలలో బాగంగా బయటకు వె ళ్లిపోవడంతో ఇంట్లో ఎవరూ లేని సమయం చూసుకుని మేఘన శనివారం ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. అయితే తన కూతురి మృతిపట్ల తనకు అనుమానాలు ఉన్నాయని మేఘన తండ్రి జంగయ్య పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఎస్ ఐ రాజేశ్వర్ కేసు నమోదుచేసుకుని దర్యాప్తు జరుపుతున్నారు. ఒకే రోజు షాద్‌నగర్ పట్టణంలో ఇద్దరు విద్యార్థినిలు ఆత్మహత్య చేసుకున్న సంఘటనలు వెలుగుచూడటం బాదాకరమైన విషయమని ప్రజలు చర్చించుకుంటున్నారు.

## పోలీసుల దాడుల్లో రూ.5700ల విలువైన మధ్యం పట్టివేత



మాడ్గుల, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 12):ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా మధ్యం విక్రయాలు జరుపుతున్నారన్న విశ్వసణీయ సమాచారం మేరకు మాడ్గుల మండలం నల్లవారిపల్లి, అవురుపల్లి గ్రామాలలో తనిఖీలు నిర్వహించి ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసి 5700 రూపాయల విలువైన మధ్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు మాడ్గుల పోలీస్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ టి. వేణుగోపాల్‌రావు తెలిపారు. ఈ సందర్భంగా నమ్మదగిన సమాచారం మేరకు నల్లవారిపల్లిలో కళ్యాన్‌కార్ మంజుల ఇంటి పై దాడులు నిర్వహించి 2775 రూపాయల విలువైన 12 బీర్లు, రెండు ఐబి హాఫ్ బాటిళ్ళను స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు. అదేవిధంగా అవురుపల్లి గ్రామానికి చెందిన బాలమోని కృష్ణయ్య ఇంటిపై దాడులు నిర్వహించి 2925 రూపాయల విలువైన 18 బీర్లు స్వాధీనం చేసుకున్నట్లు సి.ఐ వివరించారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించేవారు ఎంతటివారైనా పోలీసుశాఖ ఉపేక్షించబోదని సి.ఐ వేణుగోపాల్‌రావు పేర్కొన్నారు.

## పలు కాలనీలలో హనుమాన్ జయంతి పూజల్లో పాల్గొన్న అమరేందర్ రెడ్డి



బాలాపూర్ మేజర్ న్యూస్(ఏప్రిల్ 12): పలు కాలనీలో శ్రీ హనుమాన్ జయంతి సందర్భంగా శ్రీ ఆంజనేయస్వామి దేవాల యంలో ప్రత్యేక పూజలు ఎలిమేటి అమరేందర్ రెడ్డి నిర్వహించారు. మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో బాలాపూర్ ఆంజనేయస్వామి దేవాలయం బాలాపూర్ దేవతల గుట్ట హనుమాన్ దేవాలయం కొత్తపేట వెంకటాపురం ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో ప్రదీప్ కాంగ్రెస్ కమిటీ ఎలిమేటి అమరేందర్ రెడ్డి, వంగేటి మధుసూదన్ రెడ్డి, సామారెడ్డి, నారాయణరెడ్డి, సామ్ రెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎలిమేటి చలపతి రెడ్డి, ఇరువంటి సురేష్, ఇరువంటి వీరేష్, టేకుల శశిధర్ రెడ్డి, రామస్వామి, ఆంజనేయులు, రాజేష్, ఠాకూర్, సిల్వరి సాంబశివ, జయరాజు, శ్రావణ్, మల్లేష్ యాదవ్, విజయ్, శీను, సంజు సింగ్, దండు విజయ్, దండు శ్రీనివాస్ తదితరులు పూజలో పాల్గొని వేద పండితుల ఆశీర్వాదం పొంది స్వామివారి తీర్థప్రసాదాలు అందుకున్నారు.

## గత బిఆర్ ఎస్ ప్రభుత్వ హయాంలో రూ.25లక్షలతో కులసంఘాలకు భవనాలు

★దాతల సహకారంతో కడ్తాల్ మేస్త్రీ సంఘ భవన స్లాబ్ నిర్మాణ పనులు ప్రారంభించిన మాజీ సర్పంచ్ లక్ష్మినర్సింహ్మారెడ్డి



కడ్తాల్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 12): కడ్తాల్ మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న మేస్త్రీ సంఘ భవన స్లాబ్ నిర్మాణ పనులను శనివారం మాజీ సర్పంచ్ లక్ష్మినర్సింహ్మారెడ్డి ప్రారంభించారు. మండల కేంద్రంలో నిర్మిస్తున్న ఈ భవన నిర్మాణానికి తనతో పాటుగా ఇతర దాతల సహకారంతో కావలసిన సామాగ్రిని అందించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ మాట్లాడుతూ గత బిఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో అప్పటి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్, ఇతర ప్రజాప్రతినిధుల సహకారంతో గ్రామపంచాయతీ పరిధిలో వివిధ కుల సంఘాల భవన నిర్మాణాలకు 5లక్షల రూపాయల చొప్పున మొత్తంగా 25లక్షల రూపాయలు కేటాయించి నిర్మాణాలు పూర్తి చేయించినట్లు తెలిపారు. పదవులు శాశ్వతం కాదని మనము చేసే మంచిపనులే ప్రజలలో చిరకాలం ఉండే విధంగా నిలబెడతాయని అన్నారు. పదవులతో నిమిత్తం లేకుండ ప్రజల కోసం,ప్రజా సంక్షేమం కోసం నిరంతరం శ్రమిస్తామని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మేస్త్రీ సంఘం అధ్యక్షుడు బాల్ రాజ్, సభ్యులు మహేష్, జంగయ్య,రాములు, నర్సింహ్మా, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వీర హనుమాన్ శోభాయాత్ర



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 12) ःహనుమాన్ జయంతిని పురస్కరించుకుని చేవెళ్ల మండంలోని ఆయా గ్రామాల్లో హనుమాన్ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. చేవెళ్ల మున్సిపాలిటీ కేంద్రంలో భజరంగ్‌దళ్, విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో వీర హనుమాన్ శోభాయాత్ర చేవెళ్ల పుష్కరిణీ నుంచి షాబాద్ చౌరస్తా వరకు కన్నుల పండువగా జరిపారు. మండలంలోని చేవెళ్ల, ముడిమ్యాల కుమ్మెర, ఎన్కేపల్లి, రావులపల్లి, చన్‌వెల్లి, ఇక్కారెడ్డిగూడ, ఆలూర్, బస్తేపూర్, న్యాలట, మీర్జగూడ, ఖానాపూర్ తదితర గ్రామాల్లో హనుమాన్ జయంతి వేడుకలను ఉత్సహ కమిటీ సభ్యులు, భక్తులు ఘనంగా జరుపుకున్నారు. హనుమాన్ జయంతి సందర్భంగా అన్నదానం కార్యక్రమాలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో భక్తులు అత్తెల్లి అనంత్‌రెడ్డి, బోజిరెడ్డి, గుడుపల్లి నర్సింహ్మారెడ్డి, అత్తెల్లి అనంత్‌రెడ్డి, మంగలి యాదగిరి, కిచ్చన్నగారి వెంకట్‌రెడ్డి, వైభవ్‌రెడ్డి, దేవర సమతావెంకట్‌రెడ్డి, అత్తెల్లి మధుసూదన్‌రెడ్డి, చిల్కూరి శ్రీనివాస్, రాఘవేందర్‌రెడ్డి, మద్దెల సురేందర్, గ్రామస్తులు, యువకులు తదితరులు ఉన్నారు.

హనుమాన్ శోభాయాత్రలో పాల్గొన్న బీజేపీ నాయకులు..హనుమాన్ జయంతిని పురస్కరించుకొని మొయినాబాద్‌లో జరిగిన వీర హన్‌మాన్ విజయోత్సవ వేడుకల్లో చేవెళ్ల మండల బీజేపీ అధ్యక్షులు అత్తెల్లి అనంత్‌రెడ్డి, యువ నాయకులు మల్గారి వైభవ్‌రెడ్డి పాల్గొని పూజలు చేశారు. అనంతరం భాస్కర్ ఆసుపత్రిలో నిర్వహించిన ఏబీవీపీ కార్యక్రమంలో పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు.

## ఇన్ముల్‌నర్వలో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

★హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజల అనంతరం గ్రామంలోని ప్రధాన వీధుల గుండా హనుమాన్ శోభాయాత్ర





కొత్తూర్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 12): కొత్తూర్ మండలం ఇన్ముల్‌నర్వ గ్రామంలో శనివారం హనుమాన్ జయంతి వేడుకలను గ్రామస్థులు, హనుమాన్ భక్తుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి దాతల సహకారంతో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటుచేశారు. అనంతరం గ్రామంలోని ప్రధాన వీధుల గుండా జై భజరంగ్, జై హనుమాన్, జై శ్రీరామ్ అంటూ నినాదాలు చేస్తూ భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అదేవిధంగా సాయంత్రం యువజన సంఘాలు, భక్తుల ఆధ్వర్యంలో హనుమాన్ శోభయాత్రను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బి.దేవేందర్ యాదవ్, కె.శ్రీనివాస్‌గౌడ్, కోస్గి శ్రీనివాస్, రాజేంద్రప్రసాద్, సురేందర్, జె.శ్రీనివాస్ గౌడ్, అక్కినేనిగూడ రాజు, శ్రీనివాస్ ముదిరాజ్, రవి నాయక్, రాజశేఖర్, సురేష్, అజయ్‌నాయక్, శంకర్‌నాయక్, రవి నాయక్, గోపాల్ నాయక్, సతీష్ గుప్తా, లింగం నాయక్, శ్రీరాములు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ కొందరివారు కాదు అందరివారు

–అంబేద్కర్ విగ్రహాన్ని శుభ్రం చేసిన బీజేపీ నాయకులు



చేవెళ్ల, మేజర్‌న్యూస్(ఏప్రిల్ 12) ః భారత రాజ్యాంగం నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కె.ఎస్ రత్నం అన్నారు. భారతీయ జనతా పార్టీ పిలుపు మేరకు శనివారం చేవెళ్ల మండల అధ్యక్షులు అత్తెల్లి అనంత్ రెడ్డి, బీజేపీ యువ నాయకులు మల్గారి వైభవ్‌రెడ్డి ఆధ్వర్యంలో చేవెళ్ల పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహాన్ని కడిగి చుట్టు పక్కల శుభ్రం చేశారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... దేశంలోని ప్రతి పల్లెల్లో, వాడవాడలా అంబేద్కర్ విగ్రహాన్ని శుభ్రం చేసి కార్యక్రమం చేపట్టిందన్నారు. డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్‌ను ప్రతి ఒక్కరు గౌరవించాలని, అంబేద్కర్ కొందరివారు కాదు అందరి వారన్నారు. ఆయన సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వెంకట్‌రెడ్డి, సీనియర్ నాయకులు ఏ.శ్రీనివాస్, వెంకటేష్, న్యాయవాది కృష్ణగౌడ్, నాయకులు కృష్ణమోహన్, శ్రీకాంత్, అభి, చంద్రశేఖర్‌రెడ్డి, గాజులగూడెం శ్రీనివాస్‌రెడ్డి, బండారి చంద్రశేఖర్‌రెడ్డి, మధుకర్‌రెడ్డి, శ్రీతం, జేసింహరెడ్డి, ఆనంద్ తదితరులు ఉన్నారు.



# ప్రజల సంక్షేమం ప్రజాపాలన లక్ష్యం...

● రేవంత్ రెడ్డితో రాష్ట్రం అభివృద్ధి పరుగు పెడుతుంది....

● స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్....

పరిగి. మేజర్ న్యూస్ (ఏప్రిల్ 12). ప్రజల సంక్షేమం ప్రజాపాలన లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని, రేవంత్ రెడ్డి హాయంలో రాష్ట్రం అభివృద్ధి పరుగులు పెడుతుందని తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. శనివారం పరిగి పట్టణంలోని పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి ఆర్ ఆర్ నివాసంలో టిఆర్ ఆర్, తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి తో కలిసి విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో అన్ని విధాలుగా అభివృధి చేస్తున్నామన్నారు. రాష్ట్రమంతటా అభివృధి జరుగుతుందని, ప్రతి నియోజకవర్గంలో అన్ని ఉపాధి హామీ పనులు, ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్, అనేక నిదులతో కోట్ల రూపాయలతో నిధులు మంజూరు చేసి నియోజకవర్గాలు అభివృధి చేస్తున్నారని పేర్కొన్నారు. అనంతరం పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ ...ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు రద్దైన మళ్ళీ కేపీఎల్ ప్రాజక్టు కట్టి సాగునీరు అందిస్తామని తెలిపారు.- మొన్న జరిగిన శాసనసభ లో కేపీఎల్ ప్రాజక్టు పనులు ప్రారంభిస్తామని ప్రభుత్వం తెలపడం జరిగిందని అనుకున్న దాని ప్రకారం ప్రాజక్టు ప్రారంభిస్తామని తెలిపారు. ఉద్దండ పూర్ నుండి సాగునీరు ప్రాజెక్టుకు పనులు అయ్యాయి రాబోయే రోజుల్లో కచ్చితంగా నీరు అందిస్తా మన్నారు. హెచ్ ఎండి ఏ పరిధిలోకి పూడూరు మండలం, మరియు ఆర్ ఆర్ ఆట హైవే పొడిగించారని తెలిపారు. డబల్ రోడ్డులు మరియు యెన్నో నిధులు వికారాబాద్ జిల్లాకు రావడం జరిగిందనీ పేర్కొన్నారు. రుణమాఫీ, రైతు భరోసా నిధుల ద్వారా నియోజకవర్గానికి సుమారు 500 కోట్ల నిధులు రావడం జరిగింది. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఫలాలు కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారానే అందుతున్నాయి. - జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమాలు జిల్లా వ్యాప్తంగా కొనసాగుతున్నాయి అని తెలిపారు. ఈ కార్ర్యమంలో పట్టణ మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్.

# 27న వరంగల్‌లో జరిగే సభను విజయవంతం చేయాలి

● వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే డా. మెతుకు ఆనంద్

● బిఆర్ఎస్ పార్టీ బంట్వారం మండల పార్టీ అధ్యక్షులుగా దుర్గం చెరువు మల్లేశం



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే ఆనంద్.



బంటారం మెజర్ న్యూస్ (ఏప్రిల్ 12):
వికారాబాద్ పట్టణం ఎన్నెపల్లిలోని బిఆర్ఎస్ భవన్ జిల్లా పార్టీ కార్యాలయంలో నిర్వహించిన వికారాబాద్ నియోజకవర్గ బంట్వారం మండల ముఖ్య నాయకుల సమావేశానికి హాజరైన వికారాబాద్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్, సమావేశంలో భాగంగా మండల పార్టీ నాయకులు, కార్యకర్తల అభిప్రాయం మేరకు బంట్వారం మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులుగా దుర్గంచెరువు మల్లేశం, వర్కింగ్ ప్రెసిడెంట్ గా అల్లాపురం శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా ఖాజా పాషా, యూత్ ప్రెసిడెంట్‌గా చంద్రశేఖర్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా అశోక్ ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా నియమితులైనవారికి జిల్లా పార్టీ అధ్యక్షులు డాక్టర్ మెతుకు ఆనంద్ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ నెల 27న వరంగల్ లో నిర్వహించనున్న రజతోత్సవ సభ కు పెద్ద ఎత్తున తరలి వెళ్లి విజయవంతం చేద్దామన్నారు, గతంలో లాగా పార్టీలో వర్గాలు ఏర్పడకుండా చూసుకోవాల్సిన బాధ్యత మన అందరి పైన ఉందన్నారు, సాధారణంగా ఏ పార్టీలో అయినా అధికారంలో ఉన్నప్పుడు పదవుల కోసం పోటీ ఉండడం సర్వసాధారణం కానీ ప్రస్తుతం బిఆర్ఎస్ పార్టీ ప్రతిపక్షంలో ఉన్నా కూడా అధికారంలో ఉన్నప్పటి కంటే ఎక్కువ పోటీ నెలకొందన్నారు. పార్టీలో పదవిలో కొనసాగుతున్న ఏ వ్యక్తి అయినా అధిష్టానం యొక్క ఆదేశాల్ని శిరసా వహించాలన్నారు, చెడుని చూశాక మంచి విలువ తెలుస్తుంది అన్నట్టుగా మన రాష్ట్రంలో రేవంత్ రెడ్డిని చూశాక కేసీఆర్ విలువ తెలుస్తుందని.

తెలంగాణలో మళ్ళీ రాబోయేది బిఆర్ఎస్ ప్రభుత్వమే అన్నారు, ఈ సమావేశంలో ఖీఖిఇచిఎఆఅ మాజీ చైర్మన్ నాగేందర్ గౌడ్, రాష్ట్ర బీసీ కమిషన్ మాజీ సభ్యులు శుభప్రద్ పటేల్, వికారాబాద్ పట్టణ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గోపాల్ ముదిరాజ్, సీనియర్ నాయకులు బల్వంత్ రెడ్డి, మేక చంద్రశేఖర్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, మర్పల్లి మండల అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి వికారాబాద్ మండల అధ్యక్షులు నారెగూడెం మహిపాల్ రెడ్డి, మండల సర్పంచ్ ల సంఘం మాజీ అధ్యక్షులు నర్సింలు, రొంపల్లి మాజీ సర్పంచ్ వీరప్ప. కొల్లూరు సాయిలు. సయ్యద్ ఫెరోజ్ పటేల్ నాగవరం శీను జి వెంకటేశం వై రాములు. బండి ప్రవీణ్ కుమార్.. ఎంపీటీసీ ప్రవీణ్, ఖంఅఖి మాజీ వైస్ చైర్మన్ బల్వంత్ రెడ్డి, సీనియర్ నాయకులు విరయ్య, నాగరాజు, ఖలీమ్ పాషా, మబ్బు రాజు, ప్రభు కుమార్, అంజి, సుదర్శన్, నరేష్, మౌలాన, నాగిరెడ్డి, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

# హనుమాన్ జయంతి పూజ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి

దోమ, మేజర్‌న్యూస్ (ఎప్రిల్ 12)ః దోమ మండల పరిధిలోని కొండాయపల్లి గ్రామ పంచాయతిలో శనివారం హనుమాన్ జయంతి పూజ కార్యక్రమములో మాజీ ఎమ్మెల్యే కోప్పుల మహేష్ రెడ్డి అంజనేయస్వామికి పూజ పాల్గొనడం జరిగింది . హనుమాన్ జయంతి సందర్భంగా గ్రామస్తులకు శుభాకాంక్షలు తెలియజేశారు. హనుమాన్ భక్తి బలం బుద్ధి ధైర్యానికి ప్రతీక అయిన హనుమంతుడి అశయ సాధనలో ప్రతి ఒక్కరూ అడుగులు వేద్దాం అని అన్నారు.సంకల్పం శక్తి సేవ ఇవన్నీ హనుమంతుని గుణాలే అయన్ని మనసారా ప్రార్దిద్దాం మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి తెలియజేశారు . ఈకార్యక్రమములో దోమ మండల మాజీ జెడ్పిటిసి కోప్పుల నాగిరెడ్డి,దోమ మండల మాజి వైస్ ఎంపీపీ జి.మల్లేశం, మండలయూవనాయకులు శశిధర్ రెడ్డి, గ్రామస్తులు నిమ్మలి మొగులయ్య,నందిపెట పిరంగి, ఈడ్గి అనంతయ్య గౌడ్, బల్ల బాలకృష్ణయాదవ్, నిమ్మలి కృష్ణయ్య, నాడేపల్లి బసమ్మ, వర్ల బిమమ్మ,లక్కాయిపల్లి అంజనేయులు,కె.భానువర్దన్ రెడ్డి, నందిపెట రమేష్, నిమ్మలి వెంకటయ్య, నిమ్మలి హనుమంతు, ఈడ్గి రాంచదర్ గౌడ్,నిమ్మలి అనిల్ కుమార్, వర్ల అశోక్, సాలిగెరి నరేష్,నందిపెట నర్సిములు, నందిపెట రాములు, మంగలి రాములు,నందిపెట చిన్నవేంకటయ్య, సాలిగేరి రాజు,నిమ్మలి ప్రసాద్, నందిపెట రావి,నిమ్మలి వేణు,నందిపెట మహేష్, కమ్మరి కాంతు, ఈడ్గి రాజు, ఈడ్గి వెంకటేష్ గౌడ్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# డిఎస్‌సి - 2008 టీచర్లకు వెంటనే వేతనాలు జమచేయాలి

● తపస్ దోమ మండలఅధ్యక్షులు రామాంజనేయులు



దోమ, మేజర్‌న్యూస్ (ఎప్రిల్ 12)ః దోమ మండలంలోడి ఎస్ సి - 2008 టీచర్లు 17 ఫిబ్రవరి 2025 రోజున 5 మంది కాంట్రాక్ట్ ఉపాధ్యాయులుగా నియామకం కాబడి ఇప్పటికీ దాదాపు రెండు నెలలు కావస్తున్న వారికి ఇప్పటివరకు వేతనాలు అందలేదని వారి ఖాతాల్లో వెంటనే వేతనాలు జమచేసి నూతన టీచర్ల బాధలు తీర్చాలని, ప్రభుత్వ ఉద్యోగం వస్తుందన్న ఆశతో వారు గతంలో పనిచేస్తున్న ప్రైవేటు ఉద్యోగం లేదా కాంట్రాక్టు ఉద్యోగాలను వదిలి ఉపాధ్యాయులుగా వృత్తిని చేపట్టడం జరిగింది. కానీ ఇప్పటివరకు వారికి వేతనాలు జమ కాక పోవడం వలన నూతన టీచర్లు ఎన్నో బాధల్ని ఎదుర్కొంటున్నారని విద్యాశాఖ అధికారులు,ఖజానా శాఖ అధికారులు సమన్వయం చేసుకొని వెంటనే వారి ఖాతాలలో ఫిబ్రవరి,మార్చి నెలల వేతనాలు జమ చేయాలని తపస్ దోమ మండల అధ్యక్షులు రామాంజనే యులు పత్రిక ముఖంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దోమ మండల ప్రధాన కార్యదర్శి నరేందర్ రెడ్డి, డిఎస్‌సి 2008 ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పెట్రోల్ పంపు భూమి పూజ కార్యక్రమం



సీఈఓ యాదగిరి

దోమ, మేజర్‌న్యూస్ (ఎప్రిల్ 12)ః నేడు ఉదయం 10 గంటలకు దోమ మండల పరిధిలోని దిర్సం పల్లి గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మోత్కూరు (దోమ) వారి ఆధ్వర్యంలో పెట్రోల్ పంపు భూమి పూజ కార్యక్రమమంలో పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నున్నారు. కావున ఈ కార్యక్రమంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ అగిరాల యాదవరెడ్డి,పి.ఎసిఎస్ డైరెక్టర్లు పాల్గొంటున్నారు.కావున ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా సీ ఈ ఓ యాదగిరి తెలియజేశారు.

# నీటి సమస్యను తీర్చిన పరిగి మార్కెట్ కమిటీ డైరెక్టర్ పి.ప్రభాకర్ రెడ్డి

దోమ, మేజర్‌న్యూస్ (ఎప్రిల్ 12)ః దోమ మండల పరిధిలోని గుండాలలో గ్రామంలోనీటి సమస్య ఉంది అని కాలనీవాసులు పరిగి మార్కెట్ కమిటీ డైరెక్టర్ పి.ప్రభాకర్ రెడ్డి దృష్టికి తీసుకురావడం వలననీటి సమస్య తెలుసుకొని మార్కెట్ కమిటీ డైరెక్టర్ పి.ప్రభాకర్ రెడ్డి కొత్త కాలనీబోరు భావిలో సింగల్ ఫేస్ కొత్తది మోటారు బిగించడంతో కాలనీవాసులు ఆనందం వ్యక్తం చేశారు.



# ఎక్సైజ్ అధికారుల దాడులు

బొంరాస్‌పేట్, యాలాల్ మండలాల్లో అధికారుల ఆకస్మిక తనిఖీలు

కొడంగల్, ఏప్రిల్ 12 (మేజర్ న్యూస్): కల్తీకల్లుకు ఉపయోగించే అల్ఫ్రాజోలం, డైజోఫామ్, క్లోరల్ హైడ్రేట్‌పై ఎక్సైజ్ అధికారులు దాడులు నిర్వహించారు.



శనివారం జిల్లా ప్రోహిబిషన్, ఎక్సైజ్ శాఖ అధికారి విజయభాస్కర్‌గౌడ్ ఆదేశానుసారం అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరిండెంట్ ఎన్.శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో బొంరాస్‌పేట్ మండలంలోని బురాన్‌పూర్, యాలాల్ మండలం ముద్దాయిపేట గ్రామంలో తనిఖీలు నిర్వహించారు. తనిఖీల్లో ఎలాంటి నిషేధిత పదార్థాలు లభించలేదని అధికారులు తెలిపారు. దాడుల్లో కొడంగల్, తాండూర్, పరిగి, వికారాబాద్ సీఐలు, ఎస్సైలు, జిల్లా టాస్క్‌ఫోర్స్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొడంగల్ సీఐ వెంకటేశం మాట్లాడుతూ ఎవరైనా కల్తీకల్లును తయారు చేసినా, కల్తీకల్లు తయారీకి ఉపయోగించే పదార్థాలను రవాణా చేసినా చర్యలు తీసుకుంటామన్నారు.

# 75 లక్షల వ్యయంతో రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

- హెచ్ఎండిఏ నిధులతో నందిహిల్స్ రోడ్ నెంబర్ వన్ టు లో మరమ్మత్తులు
- మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డికి, అధికారులకు కాలనీవాసుల ధన్యవాదాలు



బాలాపూర్ మేజర్ న్యూస్( ఏప్రిల్ 12): నంది హిల్స్ కాలనీ రోడ్ నెంబర్ వన్ టు హెచ్ఎండిఏ నిధుల 75 లక్షల వ్యయంతో రోడ్డు మరమ్మత్తులు ప్రారంభం.మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్ పేట్ రోడ్ నెంబర్ 1,2 లో మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఎన్నికల ముందు 2023లో మంజూరు చేసిన రోడ్లకు ఎట్టకేలకు శనివారం పనులు ప్రారంభం అయ్యాయనీ సహకరించిన అధికారులు అందరికీ కాలనీవాసులు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు 9వ డివిజన్ ఇన్చార్జి రామిడి నర్సిరెడ్డి ఎస్టీ సెల్ ప్రెసిడెంట్ హేము నాయక్, నంది హిల్స్ ఫేస్ వన్ అధ్యక్షులు చల్లా సురేందర్ రెడ్డి, నంది హిల్స్ ఫేస్ టు అధ్యక్షులు ఆనందం, ఉపాధ్యక్షులు రవీందర్ నాయక్, సురేష్ గుప్తా, రాజేందర్ రెడ్డి, అశోక్ రెడ్డి, విజయలక్ష్మి, పాండు నాయక్, విష్ణు, సూపర్వైజర్ రాజేష్, డి ఈ వెంకన్న, ఏ ఈ శ్రీనివాస్, వర్క్ ఇన్స్పెక్టర్ భాస్కర్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి కల్లు తిరుపతిరెడ్డి రూ.5వేల ఆర్థిక సహాయం

మాడ్గుల, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 12): మాడ్గుల మండలం ఆర్కపల్లి గ్రామానికి చెందిన ఏర్పుల రాములమ్మ గతకొంత కాలంగా అనారోగ్యంతో బాదపడుతూ శుక్రవారం రాత్రి హృతిచెంధింది. ఈ మేరకు విషయం తెలుసుకున్న ఇదే గ్రామానికి చెందిన యువజన కాంగ్రెస్ మాడ్గుల మండల మాజీ అధ్యక్షులు కల్లు తిరుపతిరెడ్డి కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఏర్పుల చైర్మన్ బిక్కయ్య, ఏర్పుల శ్రీరాములు, ఫీల్డ్ అసిస్టెంట్ ఏర్పుల యాదయ్య తదితరులతో కలిసి రాములమ్మ మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆమె కుటుంబీకులను పరామర్శించి కల్లు తిరుపతిరెడ్డి 5వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. అ దే విధంగా ఇదే గ్రామానికి చెందిన ఎస్.కె. ఇబ్రహీం వెయ్యి రూపాయలు, మహ్మద్ ఇబ్రహీం 5వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని మృతురాలి కుటుంబీకులకు అందజేశారు. రాములమ్మ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించినవారిలో గ్రామస్థులు ఏర్పుల పుల్లయ్య, గార్లపాటి యాదయ్య, పోలేపల్లి మహేష్ తదితరులు ఉన్నారు.



## ఏఐటీయుసి రంగారెడ్డి జిల్లా మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడిగా రమావత్ సక్రు నాయక్

హయత్ నగర్, మేజర్ న్యూస్: తెలంగాణ మున్సిపల్ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి రంగారెడ్డి జిల్లా రెండో మహాసభ సిపిఐ కార్యాలయం ఏఆర్ దేవరాజ్ భవన్ రాజేందర్ నగర్ లో శనివారం జరిగిన మహాసభలో ఏఐటియుసి రంగారెడ్డి జిల్లా మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడిగా రమావత్ సక్రు నాయక్ మహా సభలో ఏకగ్రీవంగ ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సక్రు నాయక్ మాట్లాడుతూ జిల్లాలో అనేక మంది మున్సిపల్ కార్మికులు పనిచేస్తున్నారని, వారి సమస్యల పైన నిరంతరం పోరాటాలు నిర్వహిస్తూ



సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు పోరాడుతానన్నారు. తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కే రామస్వామి, జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సామిడి శేఖర్ రెడ్డి, జిల్లా సమితి సభ్యులందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.

# జేఎమ్ఆర్ ఫిల్లింగ్ స్టేషన్ ప్రారంభం






హయత్ నగర్, మేజర్ న్యూస్: మన్సూరాబాద్ డివిజన్ బీ ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు జక్కిడి రఘువీర్ రెడ్డి విజయవాడ హైవే అబ్దుల్లాపూర్ మెట్టు దగ్గర నూతనంగా ఏర్పాటు చేసిన జే ఎమ్ ఆర్ మెట్టు ఫిల్లింగ్ స్టేషన్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి, సూర్యపేట ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి, ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి, భువనగిరి పార్లమెంట్ బీ ఆర్ ఎస్ పార్టీ ఇంచార్జ్ క్యామ మల్లేష్, గడ్డిఅన్నారం మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి, నల్గొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి, తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు గాదరి కిషోర్, ఆలేరు మాజీ శాసనసభ్యులు భిక్షమయ్య గౌడ్, ఎల్.బి.నగర్ నియోజకవర్గ ముఖ్య నాయకులు హాజరయ్యారు.

## మహిళల ఆరోగ్య సంరక్షణలో అత్యాధునిక రోబోటిక్ సాంకేతికత కీలక పాత్ర: డాక్టర్ మంజుల అనగాని

హైదరాబాద్,మేజర్ న్యూస్ : మహిళల ఆరోగ్య సంరక్షణలో అత్యాధునిక రోబోటిక్ సాంకేతికత కీలక పాత్ర పోషిస్తోంది. భారతదేశానికి గర్వకారణంగా, పద్మశ్రీ అవార్డు పొందిన డాక్టర్ మంజుల అనగాని, క్లినికల్ డైరెక్టర్, రోబోటిక్ గైనకాలజిస్ట్ హెడ్ ఆఫ్ డిపార్ట్మెంట్, కేర్ వత్సల్య, ఉమెన్ అండ్ చైల్డ్ ఇన్స్టిట్యూట్, కేర్ హాస్పిటల్స్, బంజారాహిల్స్ లో హ్యూగో ఆర్ఏఎస్ సిస్టమ్ ఉపయోగించి ఇరవై విజయవంతమైన శస్త్రచికిత్సలు చేశారు. ఇది మహిళల ఆరోగ్య సంరక్షణ శస్త్రచికిత్సలో ఒక పెద్ద మార్పు.ఈ విధానం ముఖ్యంగా తీవ్రమైన ఎండోమెట్రియోసిస్, ఫైబ్రాయిడ్స్ మరియు కాన్సర్ వంటి క్లిష్ట పరిస్థితుల్లో చాలా ఉపయోగకరంగా ఉంది. హ్యూగో ఆర్ఏఎస్ సిస్టమ్ ద్వారా శస్త్రచికిత్సలు అధిక స్పష్టతతో, తక్కువ రక్త నష్టంతో రోగికి తక్కువ నొప్పి కలిగే విధంగా చేయవచ్చు.అనంతరం డాక్టర్ మంజుల అనగాని మాట్లాడుతూ, స్త్రీరోగ శస్త్రచికిత్స భవిష్యత్తు సాంకేతికత ఆధారంగా ఉంటుంది. మెడ్ట్రానిక్ కంపెనీ తయారు చేసిన హ్యూగో ఆర్ఏఎస్ సిస్టమ్ సహాయంతో సంక్లిష్ట శస్త్రచికిత్సలు సులభంగా, ఖచ్చితంగా చేయడం సాధ్యమవుతోంది. ఇది రోగులకు తక్కువ నొప్పి, వేగంగా కోలుకునే అవకాశం కల్పిస్తుంది. ఇది ఆధునిక వైద్యానికి సూచించే దిశ, అన్నారు.

## బార్ అసోషియేషన్ అధ్యక్షుడికి ఎమ్మెల్యే సన్మానం



ఫరూఖ్‌నగర్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 12): షాద్‌నగర్ న్యాయవాద బార్ అసోషియేషన్ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన నర్రా వేణుగోపాల్ రావుకు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అభినందనలు తెలియజేశారు. శనివారం బార్ అసోషియేషన్ అధ్యక్షుడు వేణుగోపాల్ రావును మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డితో కలసి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ శాలువాతో సన్మానించి శుబాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా భవిష్యత్‌లో మరిన్ని ఉన్నత పదవులు అదిరోహించాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి శ్యామ్‌సుందర్ రెడ్డి, మాజీ ఎంపిపి శివశంకర్ గౌడ్, న్యాయవాదులు పాల్గొన్నారు.

## ప్రజల కోసం చలివేంద్రం, మజ్జిగ, అంబలి కేంద్రం ప్రారంభించడం అభినందనీయం

– కార్పోరేషన్ కమిషనర్ శరత్‌చంద్ర



గండిపేట్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 12): బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ప్రజల కోసం చలివేంద్రం, మజ్జిగ, అంబలి పంపిణీ కార్యక్రమాన్ని కార్పోరేషన్ కమిషనర్ శరత్‌చంద్ర ప్రారంభించారు. ఈ మేరకు శనివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కార్పోరేషన్ పరిధిలోని హైదర్‌షాకోట్ ఇంద్రనగర్ కాలనీలో ఈ కార్యక్రమాన్ని నిర్వాహకులు ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు. ప్రజల కోసం ఏర్పాటు చేసిన ఈ సదుపాయాన్నిప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జీ.యాదయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు పూర్ణం నర్సింగ్‌రావు ముదిరాజ్, దేవి, సువర్ణ, సుగుణ, అరుణ, రమాదేవి, హేమలత, సంతోషి, ప్రీతి, మీనాక్షి, కరుణ, భాగ్య, జ్యోతి, బాలమ్మ, లక్ష్మీనారాయణ, కోటేశ్వర్‌రావు, శ్రీజ, సందీప్, లక్ష్మి, పార్వతి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హనుమ జయంతి వేడుకలు





ఆమనగల్లు, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 12) ఆమనగల్లు పట్టణం సమీపంలోని మాడుగుల రోడ్డు ప్రక్కన ఉన్న అంతిరింతిరి కొండ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయంలో శనివారం హనుమ జయంతిని పురస్కరించుకొని ఆలయంలో ఘనంగా హనుమ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో దంపతులు సామూహిక వ్రతాలు, యజ్ఞం చేపట్టారు. అనంతరం ఆలయంలో నిర్వహించిన పూజలలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. జయంతి వేడుకలను పురస్కరించుకొని ఆలయ ప్రాంగణం జైశ్రీరామ్ నినాదాలతో మారుమ్రోగినది. కార్యక్రమంలో పరమేష్, ఆంజనేయులు, మల్లేష్, తిరుపతి, రమేష్, కొండల్, రామచంద్రయ్య, కృష్ణ దంపతులు, ఆలయ పూజారి పాల్గొన్నారు.

# ప్రారంభానికి నోచుకోని నూతన ఆసుపత్రి

● నిర్మాణం పూర్తయి 8 నెలలు గడుస్తున్నా ప్రారంభించడం లేదు ● పాత ఆసుపత్రిలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న డాక్టర్లు, రోగులు.. ● ప్రారంభానికి పాలకులు సమయం ఇవ్వడం లేదనే ప్రచారం..! ● అధికారులు, పాలకులపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్న స్థానికులు

వికారాబాద్, మేజర్‌న్యూస్ (మార్చి 23): వికారాబాద్ పరిసర ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు 100 పడలక ఆసుపత్రిని నిర్మించారు. దిన దినం పాత ఏరియా ఆసుపత్రికి రోగుల సంఖ్య పెరుగుతుండడంతో అక్కడ సమస్యగా మారింది. రోగులు, వైద్యులు తీవ్ర సమస్యలు ఎదుర్కుంటున్నప్పటికి పూర్తయిన 100 పడకల ఆసుపత్రిని మాత్రం ప్రారంభించకపోవడం ఆశ్చర్యకరం. ఈ ఆసుపత్రి నిర్మాణం పూర్తయి దాదాపు 8 నెలలు గడుస్తున్నా ఇప్పటి వరకు ప్రారంభించకపోవడం గమనార్హం. మెడికల్ కళాశాల యాజమాన్యం, డాక్టర్లు, రోగులు ఏరియా ఆసుపత్రిలోనే ఉండడంతో అందులో స్థలం సరిపోక అనేక అవస్థలు పడుతున్నారు. అంతేకాకుండా ప్రతి రోజు ఆసుపత్రికి వందలాద మంది చికిత్స కోసం రావడంతో అక్కడ సరైన సదుపాయాలు లేక పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అలాగే వివిధ డిపార్ట్‌మెంట్‌లకు సంబందించిన 4 నుండి 5 మంది డాక్టర్లు ఒకే రూంలో రోగులకు ఓపీ చూడాల్సిన పరిస్థితి ఏర్పడింది. దీంతో



ప్రారంభానికి సిద్దంగా ఉన్న 100 పడకల ఆసుపత్రి

రోగులు ఏ డాక్టర్ వద్దకు వెళ్లి చికిత్స చేయించుకోవాలో తెలియక సతమతమౌతున్నారు. కొత్త ఆసుపత్రిని ప్రారంభిస్తే అక్కడ ఒక్కొక్క విభాగ డాక్టర్లకు ఒక్కో రూమ్ కేటాయించే ఆస్కారం ఉండడంతో ప్రజలు అక్కడ సులభంగా వైద్య చికిత్సలు చేసుకునే అవకాశం ఉన్నప్పటికి దానిని వాడుకలోకి తీసుకరాకపోవడం విడ్డూరం. అంతేకాకుండా పాత ఆసుపత్రిలో గర్భిణీలకు బెడ్లు సరిపోక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న సంఘనలు ఎన్నో ఉన్నాయి. అయితే పూర్తయిన ఆసుపత్రిని ప్రారంభించడానికి సంబందిత పాలకులు సమయం ఇవ్వడం లేదనే ప్రచారం జరుగుతుంది. ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటునప్పటికి ప్రారంభానికి సిద్దంగా ఉన్న నూతన ఆసుపత్రిని ప్రారంభించకపోవడం ఏంటని అధికారులపై, ప్రజా ప్రతినిధులపై స్థానిక ప్రజలు మండిపడుతున్నారు.

# పిఆర్టియు టీఎస్ సంక్షేమ సంఘం నుండి లక్ష ఆర్థిక సహాయం

కీసర, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 12): నాగారం ప్రాథమిక పాఠశాల్లో పనిచేస్తూ ఇటీవల అకాల మరణం చెందిన ఉపాధ్యాయురాలు అనురాధ కుటుంబ సభ్యులను పిఆర్టియు టిస్ ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి కలిసి పరామర్శించారు. శనివారం పిఆర్టియు నేతలతో కలిసి ఆ కుటుంబసభ్యులకు దైర్యం చెప్పి పిఆర్టియు టిస్ సంక్షేమ నిధి నుండి 1లక్ష రూపాయల చెక్ ను అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి మాట్లాడుతూ అనురాధ టీచర్ మృతి ఇటు కుటుంబానికి అటు విద్యా రంగానికి కూడా తీరని లోటని అన్నారు. అనుకోకుండా ఇలాంటి విపత్కర పరిస్థితి ఎదురైనప్పుడు ఉపాధ్యాయుల కుటుంబానికి అండగా ఉండడానికి పిఆర్టియు టిస్ ఉపాధ్యాయ సంక్షేమ నిధి కింద ఆర్థిక సహాయం చేస్తుందని గుర్తు చేశారు. సభ్యులు పిఆర్టియు సంఘంలో సంక్షేమంకై కేవలం సంవత్సరానికి 500 క్రియాశీల సభ్యత్వం తో ఈ సౌకర్యం పిఆర్టియు టిస్ కల్పించిందన్నారు. పిఆర్టియు టిస్ ఎల్లప్పుడూ ఉపాధ్యాయుల పక్షపాతిగా



ఉంటుందని ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా అధ్యక్షులు రామేశ్వర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి ఆనంద్ రెడ్డి, నాగారం మున్సిపల్ మాజీ చైర్మన్ చంద్రా రెడ్డి, కీసర మండల అధ్యక్షులు చీర యాదగిరి, ప్రధాన కార్యదర్శి ఈగ శ్రీనివాస్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కల్పన, రాష్ట్ర, జిల్లా, మండల బాధ్యులు, మహిళా ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నాగారం ఎస్వి నగర్‌లో చలివేంద్రం ప్రారంభం

● ఎనిశెట్టి చంద్రమౌళి గుప్తా సేవలు అభినందనీయం

కీసర, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 12): నాగారం మున్సిపాలిటీ పరిధిలోని ఎస్వి నగర్ ప్రధాన రహదారి రోడ్ నెంబర్?1 వద్ద ఉన్న శ్రీ సాయి గ్రాండ్ మినీ కన్వెన్షన్ ఫంక్షన్ హాల్ వద్ద, ఎనిశెట్టి చంద్రమౌళి గుప్తా ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని స్థానిక నాయకుడు కొమిరెల్లి సుధాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "ప్రతి వేసవికాలంలో బాటసారుల దాహాన్ని తీర్చేందుకు చల్లని తాగునీటి అందుబాటులో ఉండేలా చూడటం ఎంతో ప్రాశస్త్యమైన పని. కుల మతాలకు అతీతంగా సేవలందిస్తున్న చంద్రమౌళి అభినందనీయులు," అని తెలిపారు. ఇలా వేసవిలో పర్యాటకులకు, బాటసారులకు ఉపశమనం కలిగించే ఈ చలివేంద్రం, సమాజానికి ఎనిశెట్టి చంద్రమౌళి గుప్తా అందిస్తున్న మానవతా సేవకు నిదర్శనం. ఈ కార్యక్రమంలో మోకు జగన్ మోహన్ రెడ్డి, కొత్త గోపాల్ రెడ్డి, మామిడి నవీన్ రెడ్డి, పైళ్ల మల్లా




రెడ్డి, సారా బాల్ రాజ్, కొమిరెల్లి వీరారెడ్డి, ఉచిడి అంజన్ రెడ్డి, ఏనుగు రమణా రెడ్డి, పండగ నర్సింహా, మర్రి లక్ష్మా రెడ్డి, మోడల నర్సింహా, ఈశ్వర్, గుమ్మడి వేణు, భాష తదితరులు పాల్గొన్నారు.

# పెద్దేముల్‌ల్లో హనుమాన్ శోభయాత్ర...



పెద్దేముల్‌లో హన్‌మాన్ శోభయాత్ర.

పెద్దేముల్ , మేజర్‌న్యూస్(ఏప్రిల్ 12 ):
మండలంలోని పెద్దేముల్, మంబాపూర్, గాజీపూర్, తట్టెపల్లి, అడ్కిచెర్లతో పాటు పలు గ్రామాలల్లో శనివారం హన్‌మాన్ దేవాలయ కమిటి అధ్వర్యంలో హన్‌మాన్ శోభయాత్రలను ఘనంగా నిర్వహించారు. పెద్దేముల్‌ల్లో హన్‌మాన్ చిత్రపటాన్ని హన్‌మాన్ దేవాలయం నుండి బస్టాండ్ వరకు ఊరేగించి శోభయాత్రను నిర్వహించారు. చిన్నారులతో చిట్నల భజనలు, కోళాటాలు నిర్వహించారు. గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. భక్తులకు తీర్థ ప్రసాదాఈలు అందచేశారు. ఈ కార్యక్రమంలో భజన భక్తులతో ఎ ా ట ు త దిత ర ు లు పాల్గొన్నారు.





కోళాటాలు చేస్తున్న చిన్నారులు.

## బధ్యానాయక్ తండాలో విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం





దోమ, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 12): దోమ మండల పరిధిలోని బధ్యానాయక్ తండాలో శ్రీ అభయ ఆంజనేయస్వామి, ధ్వజస్తంభ, శివాలయ నందీశ్వర, గణపతి, నవగ్రహ, నాగదేవత, విగ్రహ ప్రతిష్టాపన పూజా కార్యక్రమంలో పాల్గొన్న పరిగి మాజీ శాసనసభ్యులు కొప్పుల మహేష్ రెడ్డి . ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి నాగిరెడ్డి, దోమ మండల మాజీ వైస్ ఎంపీపీ మల్లేశం, పరిగి మండల బి ఆర్ ఎస్ అధ్యక్షులు అంజనేయులు,ఆలయ పురోహితులు కరణం శ్రీకాంత్ రావు, గొన్యానాయక్ తండా మాజీ సర్పంచ్ ఆమ్రయ్యమ్మ, మోత్కూర్ మాజీ సర్పంచ్ కోమటి బాయి,శేషిదర్ రెడ్డి,పీరంపల్లి రాజు, సారా శ్రీనివాస్ , తండా పెద్దలు ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా హనుమాన్ జయంతి

యాలాల మేజర్ న్యూస్ (ఏప్రిల్ 12): మండలం పరిధిలోని జుంటుపల్లి,పగిడిపల్లి గ్రామంలో శ్రీ ఆంజనేయస్వామి ఆలయాల్లో హనుమాన్ జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఆంజనేయ స్వామి ఆలయంలో వైభవంగా వేడుకలు జరిగాయి. స్వామి వారికి ఉదయం విశేష అభిషేక పూజలతో ప్రత్యేక పూజలు, నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ధూప దీప నైవేద్యం ఆలయ ప్రధాన అర్చకులు జుంటుపల్లి తమలి అశోక్ ఆధ్వర్యంలో పూజలు జరిగాయి. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.



## నాగారంలో వైభవంగా హనుమాన్ శోభాయాత్ర



కీసర,మేజర్ న్యూస్ (ఏప్రిల్ 12): శ్రీ హనుమాన్ జయంతి సందర్భంగా నాగారంలో విజయ శోభాయాత్రను అత్యంత వైభవంగా నిర్వహించారు. మాజీ మున్సిపల్ చైర్మన్ కౌకుంట్ల చంద్రరెడ్డి ఆధ్వర్యంలో భక్తుల నినాదాలతో శనివారం జెండా ఊపి శోభాయాత్రను ప్రారంభించారు. అభయ ఆంజనేయస్వామి ఆలయం వద్ద మొదలైన ఈ యాత్ర, శ్రీ హనుమాన్ జయంతి ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఓల్డ్ మార్కెట్ రోడ్ శివాజీ చౌక్ నుండి ప్రారంభమై, పలు కాలనీల గుండా సాగుతూ సింహపురి కాలనీ పంచముఖి హనుమాన్ ఆలయం వద్ద ముగిసింది. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ చంద్రరెడ్డి మున్సిపల్ ప్రముఖులతో కలిసి పాల్గొన్నారు. శోభాయాత్రలో మంగళవాయిద్యాలు, పతాకాలు, నినాదాలతో కూడిన ఉత్సాహభరిత వాతావరణం నెలకొంది. మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు, వివిధ కాలనీల నాయకులు, హనుమాన్ భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

